

ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి

9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -138 | పేజీలు - 8 | వెల ₹03/- | గురువారం 3 సెప్టెంబర్ 2026

ఉత్తరాంధ్రను తాకిన గోదారి జలసిరులు

పాయకరావుపేట వద్ద జలహారతి పట్టిన సీఎం చంద్రబాబు

పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు చేరిన గోదావరి జలాలు

పాయకరావుపేట వద్ద నీటికి సాష్టాంగ నమస్కారం చేసిన సీఎం చంద్రబాబు

తొలి దశలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5 లక్షల మందికి తాగునీరు

పలు నదులు, కొండలను దాటుతూ నిర్మించిన కాలువ ఒక ఇంజనీరింగ్ అద్భుతం

భవిష్యత్తులో 8 లక్షల ఎకరాలకు నీరందించడమే లక్ష్యమని వెల్లడి





అనకాపల్లి, సెప్టెంబర్,02(రిపబ్లిక్ న్యూస్)

ఉత్తరాంధ్ర దశాబ్దాల కల సాకారమైంది. పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్ర నేలను తాకాయి. ఈ చారిత్రక ఘట్టానికి అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వేదికైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి జలాలకు జలహారతి ఇచ్చి, పవిత్ర జలాలను శిరస్సున చల్లుకున్నారు. అనంతరం నేలపై సాష్టాంగ ప్రమాణం ఆచరించి, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన క్షణాన తన కృతజ్ఞతను చాటుకున్నారు. ఓ దశలో కాలువ నుంచి నీరు ప్రవహిస్తుంటే, చంద్రబాబు మెడలోని పచ్చ కండువా తీసి గాల్లో గిరగిరా తిప్పి తన ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబును చూసి మిగతా నేతలు, రైతులు కూడా తమ కండువాలను**మిగతా 2లో...**

జనసేనకు 'జై కొట్టు'

జనసేన యువజన విభాగానికి 'జై కొట్టు'గా నామకరణం



జనసేన యువజన విభాగానికి 'జై కొట్టు'గా నామకరణం

పిఠాపురంలో లోగోను ఆవిష్కరించిన మంత్రి నాదెండ్ల మనోహర్

ఆడియో సందేశం ద్వారా శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్

నిరంకుశ జగన్‌ను ఓడించడంలో జనసేనది కీలకపాత్రన్న నాదెండ్ల

పవన్ జన్మదిన వేడుకలతో కలిసి ఘనంగా జరిగిన కార్యక్రమం

పిఠాపురం సెప్టెంబర్,02(రిపబ్లిక్ న్యూస్)

✓ ఏపీ డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ యువజన విభాగాన్ని ఆవిష్కరించారు. జనసేన పార్టీ



యువజన విభాగానికి 'జై కొట్టు' అని నామకరణం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో బుధవారం జరిగిన ఓ భారీ కార్యక్రమంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ యువజన విభాగం లోగోను**మిగతా 2లో...**

ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు బీజేపీ కీలక బాధ్యతలు

సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా సత్యకుమార్ యాదవ్ నియామకం

మోదీ 25 ఏళ్ల ప్రజా సేవను పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యక్రమాలు

క్షేత్రస్థాయి పర్యవేక్షణ బాధ్యతలను చూడనున్న సత్యకుమార్



ఢిల్లీ సెప్టెంబర్,02(రిపబ్లిక్ న్యూస్)

ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బీజేపీ అధిష్ఠానం కీలకమైన ప్రాధాన్యాన్ని అప్పగించింది. ప్రధానమంత్రి మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న**మిగతా 2లో...**

అయోధ్య రామ మందిరానికి కొత్త సీఈఓ..

రామ మందిరానికి తొలి సీఈఓగా జీతేంద్ర మిశ్రా ఎంపిక

గతంలో ఎయిర్‌ఫోర్స్ వెస్ట్రన్ కమాండ్ చీఫ్‌గా బాధ్యతలు

మందిర భద్రతకు శాశ్వత కమిటీ ఏర్పాటు ప్రతిపాదన

విరాళాల అక్రమాలపై సిట్ విచారణను సమీక్షించనున్న ట్రస్ట్





ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

రాజ్‌నాథ్‌సింగ్, రామ్మోహన్‌నాయుడితో భేటీ

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 సమ్మిట్ కు రాజ్‌నాథ్ ను ఆహ్వానించిన రేవంత్

డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని విన్నపం

రాష్ట్రంలో విమానాశ్రయాల విస్తరణపై రామ్మోహన్ తో చర్చించిన సీఎం

ఢిల్లీ సెప్టెంబర్,02(రిపబ్లిక్ న్యూస్)

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితో వరుసగా భేటీ అయ్యారు. రాష్ట్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల **మిగతా 2లో...**

ఇడుపులపాయలో జగన్ నివాళి

వైఎస్సార్ 17వ వర్ధంతి..

తండ్రి సమాధి వద్ద అంజలి ఘటించిన వైఎస్ జగన్

పాల్గొన్న వైఎస్ విజయమ్మ, భారతి, కుటుంబ సభ్యులు

వైఎస్సార్‌ను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు



ఇడుపులపాయ సెప్టెంబర్,02(రిపబ్లిక్ న్యూస్)

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద **మిగతా 2లో...**

నాపై కాదు.. ముందు రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోండి

: ఢిల్లీలో కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు!

ఢిల్లీలో పార్టీ అధిష్ఠానాన్ని కలిసిన కొండా సురేఖ

పార్టీలో బీసీ నేతలను టార్గెట్ చేస్తున్నారని విమర్శ

అధిష్ఠానం తనను రాజీనామా చేయాలని కోరలేదని వెల్లడి

ఢిల్లీ సెప్టెంబర్,02(రిపబ్లిక్ న్యూస్)

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ మంత్రి కొండా సురేఖ... సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె... తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని పార్టీ పెద్దలను డిమాండ్ చేశారు. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేస్తూ చర్యలు తీసుకోవాలనుకోవడం**మిగతా 2లో...**





జేఎన్టీయూలో నూతన హాస్టళ్లను ప్రారంభించిన మంత్రి లోకేశ్

అమరావతి, సెప్టెంబర్,02(రిపబ్లిక్ న్యూస్)

రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నేడు పల్నాడు జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నరసరావుపేట మండలం కాకాని గ్రామ సమీపంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో (జేఎన్టీయూ కాకినాడ పరిధి) నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాలను ఆయన ప్రారంభించారు. రూ.70 కోట్ల వ్యయంతో 1,600 మంది విద్యార్థినీ విద్యార్థుల కోసం ఆధునిక సౌకర్యాలతో ఈ వసతి గృహాలను నిర్మించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన

మళ్లీ ఉద్రిక్తతలు



మరింత ముదురుతున్న యుద్ధ వాతావరణం

అమెరికా, ఇరాన్‌ల మధ్య పరస్పర దాడులు

పెళ్లి వేడుకపై అమెరికా క్షిపణి దాడి

ఐదుగురు మృతి, 50 మందికి గాయాలు

ప్రతీకార దాడులకు దిగిన ఇరాన్ సైన్యం

ప్రతీకారం తీర్చుకుంటాం..

అమెరికాకు ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్!

టెహ్రాన్,ఢిల్లీ సెప్టెంబర్,02(రిపబ్లిక్ న్యూస్)

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. అమెరికా దాడులతో మళ్లీ అనిశ్చితి ఏర్పడింది. మంగళవారం రాత్రి అమెరికా దాడులు చేయడంతో ఇరాన్ కూడా ప్రతీకార దాడులకు దిగింది. ఇందుకు సంబంధించి ఇరాన్ మీడియాలో పలు కథనాలు వెలువడ్డాయి. ఇరాక్, జోర్డాన్‌పై ఇరాన్ ప్రత్యేక **మిగతా 2లో...**

జనసేనకు 'జై కొట్టు'





మొదటిపేజీ తరువాయి


ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంతో పిఠాపురం జనసేన శ్రేణుల నినాదాలతో మార్మోగిపోయింది.

ఈ సందర్భంగా వేలాది బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. 'జై జనసేన', 'జై పవన్ కల్యాణ్' నినాదాలతో పట్టణ వీధులు దద్దరిల్లాయి. ఈ కార్యక్రమానికి జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ఆడియో సందేశాన్ని పంపారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యల కారణంగా పవన్ కల్యాణ్ పూర్తిస్థాయిలో సమయం కేటాయించలేకపోతున్నారని, అయినప్పటికీ ఆయన ఆలోచనలు ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం చుట్టూనే ఉంటాయని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

అనంతరం నాదెండ్ల మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కూటమి విజయంలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. "నిరంకుశ జగన్‌ను ఓడించి, ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో మనమందరం సఫలమయ్యాం" అని అన్నారు. పవన్ కల్యాణ్ ఆశయాలకు అనుగుణంగా యువత పార్టీని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలకు వేదికగా నిలిచింది. నాదెండ్ల మనోహర్ కేక్ కట్ చేసి, పవన్ కల్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక గీతాలు, ఎలక్ట్రిక్ వాహనాల ప్రదర్శన ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యువతను పార్టీలో మరింత క్రియాశీలం చేసే లక్ష్యంతో 'జై కొట్టు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ఉత్తరాంధ్రను తాకిన గోదారి జలసిరులు





మొదటిపేజీ తరువాయి

గాల్లో ఊపుతూ హర్షం వెలిబుచ్చారు.

అంతకుముందు, పాయకరావుపేట వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రెగ్యులేటర్ బటన్ నొక్కి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకంలోకి గోదావరి నీటిని విడుదల చేశారు. దాంతో కాలువలోకి ప్రవేశించిన గోదావరికి చంద్రబాబు జలహారతి పట్టారు. అనంతరం చంద్రబాబు, మరికొందరు రైతులు కూడా రెగ్యులేటర్ ఆన్ చేశారు.ఈ కార్యక్రమానికి మంత్రులు వంగలపూడి అనిత, అచ్చెన్నాయుడు, నారాయణ, కొలుసు పార్థసారథి, కొల్లు రవీంద్ర, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ సీఎం రమేశ్ తదితరులు హాజరయ్యారు.

చంద్రబాబు ఓపెన్ టాపు జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ పోలవరం ఎడమ కాలువ వద్దకు చేరుకున్నారు. సీఎంను స్వాగతిస్తూ వివిధ రీతుల్లో కళాకారులు స్వాగతం పలికారు. తప్పెటగుళ్లు, కోలాటం వంటి ప్రదర్శనలతో అలరించారు.పోలవరం జలాల ప్రయాణం ఒక అద్భుతమైన ఇంజనీరింగ్ విన్యాసం. తూర్పు కనుమలను తొలిచి, ఏలేరు, పంపా, తాండవ, వరాహ, శారద వంటి నదులను దాటుకుంటూ ఈ కాలువను నిర్మించారు. కొన్ని చోట్ల నదుల ప్రవాహానికి ఎగువన అక్విడెక్టులు నిర్మించగా, ఏలేరు నది గర్భం కింద నుంచి సైఫన్ ద్వారా నీటిని తరలించడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. ఈ కాలువను ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో అనుసంధానం చేయడం ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్రకు చేరాయి.

ఈ ప్రాజెక్టుతో తొలి దశలో అనకాపల్లి, విశాఖ, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల్లోని 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 5.23 లక్షల మందికి తాగునీరు అందనుంది. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర వ్యాప్తంగా 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.

ఉత్తరాంధ్ర దశాబ్దాల కలను సాకారం చేస్తూ, పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు అనకాపల్లి గడ్డపై అడుగుపెట్టాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ కూటమి ప్రభుత్వం సాధించిన ఈ చారిత్రక ఘట్టానికి గుర్తుగా అనకాపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని, దాని ఫలితమే ఈ జలయజ్ఞమని అన్నారు.గత ఎన్నికల్లో ప్రధాని నరేంద్ర మోదీ, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని, ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించారని చంద్రబాబు గుర్తుచేశారు. "ఆ దీవెనల ఫలితమే నేడు అనకాపల్లికి గోదావరమ్మను తీసుకురావడం. మొన్న వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కృష్ణమ్మను మార్కాపురానికి తరలించాం. ఈరోజు పోలవరం ఎడమ కాలవ ద్వారా గోదావరిని అనకాపల్లికి తీసుకొచ్చాం. ఇది ఒక చారిత్రక ఘట్టం" అని ఆయన అన్నారు. హెలికాప్టర్‌లో వస్తున్నప్పుడు తూర్పు కనుమలు, అడవులు, వాగులను దాటుకుని తరలివస్తున్న గోదావరి జలాలను చూసి ఎంతో సంతృప్తి కలిగిందని తెలిపారు. "అనకాపల్లి బెల్లం ఎంత తీయగా ఉంటుందో, ఈ రోజు అంతే తీయగా ఎప్పటికీ గుర్తుండిపోతుంది" అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ జల ప్రవాహం ఇక్కడితో ఆగదని, వచ్చే ఏడాది సింహాద్రి అప్పన్న చెంతకు, ఆ తర్వాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి పాదాల చెంతకు గోదావరి జలాలను తీసుకెళ్లి వంశధార నదికి అనుసంధానం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని నదులను అనుసంధానం చేసి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "గలగల గోదావరి, బిరబిరా కృష్ణమ్మ అని పాటల్లో విన్నాం గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పట్టిసీమ, పురుషోత్తపట్నం ద్వారా నదుల అనుసంధానం చేశానని, ఇప్పుడు అనకాపల్లికి నీరు తెచ్చానని, రాబోయే మూడేళ్లలో రూ. 35,000 కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. "పాలకులం కాదు, మీకు సేవకులం. పదవి అంటే పెత్తనం కాదు, జవాబుదారితనం. మాకు అహంకారం లేదు, అంకితభావం ఉంది" అని అన్నారు. ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర విజన్ 2047'తో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెడదామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

మళ్లీ ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి

సైనిక దళం ఐఆర్‌జీసీ దాడి చేసింది. కువైత్, బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించాయి. సిరిక్ ప్రాంతంలో అమెరికా దాడి వల్ల ఓ పెళ్లింట విషాదం సంభవించిందని ఇరాన్ మీడియా పేర్కొంది. ఓ చిన్నారి సహా నలుగురు మృతి చెందారని, 50 మంది గాయపడ్డారని తెలిపింది. ఈ ఉదంతంపై ఇరాన్ సుప్రీం లీడర్ మండిపడ్డారు. యూఎస్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. యూఎస్‌కు తమ సైన్యం మర్చిపోలేని గుణపాఠం చెబుతుందని ఐఆర్‌జీసీ ప్రతినిధి హుస్సేన్ మొహబి పేర్కొన్నారు. ఈ దాడులు ఎందుకు చేశామా? అని చింతించేలా చేస్తామని హెచ్చరించారు. అయితే, హోర్ముజ్‌లో కమర్షియల్ నౌకలపై ఇరాన్ దాడి చేసే ప్రయత్నం చేయడంతోనే తాము దాడులు చేయాల్సి వచ్చిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకూ దాడులు కొనసాగాయని పేర్కొంది. ఇక తమ భూభాగం వైపు వస్తున్న 13 బాలిస్టిక్ మిసైల్స్‌ను మార్గమధ్యంలోనే ధ్వంసం చేశామని జోర్డాన్ మిలిటరీ పేర్కొంది. మరో మూడు మిసైల్స్ నిర్మానుష్య ప్రాంతంలో కూలిపోయాయని తెలిపింది. ఇరాన్ దాడుల వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని చెప్పింది. బుధవారం ఉదయం ఇరాన్ ప్రయోగించిన పలు మిసైల్స్‌ను అడ్డుకున్నామని మరో ప్రకటనలో కువైట్ తెలిపింది. బహ్రెయిన్‌లో కూడా పేలుళ్లు సంభవించినట్లు తెలిసింది. అమెరికా దాడుల్లో చిన్నారి మరణించినట్లు ఇరాన్ మీడియాలో వార్తలు రావడంపై యూఎస్ సెంట్‌కామ్ ప్రతినిధి స్పందించారు. ఇరాన్ దళాల లాగా తాము సామాన్య పౌరులను ఏనాడు టా÷-గ్ట÷ట్ చేయలేదని స్పష్టం చేశారు. దక్షిణ ఇరాన్‌లోని సిరిక్ కౌంటీలో ఉన్న కుహెస్తక్ నగరంలో ఘోరం జరిగింది. ఒక నివాస గృహంలో జరుగుతున్న పెళ్లి వేడుకపై అమెరికా సేనలు క్షిపణితో దాడి చేశాయి. ఈ భయంకరమైన దాడిలో ఒక చిన్నారి సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని, 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని ఇరాన్ రెడ్ క్రెసెంట్ ప్రకటించింది. ఈ దారుణ ఘటనపై ఇరాన్ తీవ్రస్థాయిలో మండిపడింది. ఇదొక అత్యంత క్రూరమైన నేరమని అభివర్ణించింది. అమెరికా చేసిన ఈ దారుణ కాండకు కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయీ సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. అమాయకులైన పౌరులపై జరుగుతున్న ఈ దాడులను చూస్తూ అంతర్జాతీయ సమాజం మౌనం వహించడం అత్యంత ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మౌనంగా ఉన్న దేశాలు రేపు తమ వంతు వచ్చినప్పుడు తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని బఘాయీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. క్షి జరుగుతున్న ఇల్లు అమెరికా క్షిపణి శకలాలు తగలడంతో పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలను ఇరాన్ ప్రభుత్వ మీడియా విడుదల చేసింది. ఇల్లంతా శిథిలాల మయంగా మారిన ఆ వీడియోలు అందరినీ కలచివేస్తున్నాయి. అయితే సిరిక్ కౌంటీలో ఏ లక్ష్యాన్ని ఛేదించేందుకు అమెరికా ఈ దాడి చేసిందనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. పెళ్లి వేడుకపై జరిగిన ఈ దాడికి సంబంధించి అమెరికా ప్రభుత్వం గానీ, సైన్యం గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అమాయకుల ప్రాణాలు తీసిన అమెరికాపై ఇరాన్ ఇప్పటికే ప్రతీకార దాడులు ప్రారంభించింది. జోర్డాన్, కువైట్, బహ్రెయిన్, ఇరాక్ దేశాల్లో ఉన్న అమెరికా అనుబంధ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ బలగాలు క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడ్డాయి. హోర్ముజ్ జలసంధి సమీపంలో, దక్షిణ ఇరాన్ పరిసరాల్లో భారీ పేలుళ్లు సంభవించినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. కొన్ని నెలలుగా అమెరికా, ఇరాన్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న తాజా పరిస్థితులు పశ్చిమాసియాలో మరింత ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. అమెరికా దాడులకు ఎట్టి పరిస్థితుల్లోనూ దీటుగా బదులిస్తామని ఇరాన్ పదేపదే హెచ్చరిస్తోంది. మరోవైపు ఇరాన్ గనక మరిన్ని దాడులకు పాల్పడితే తీవ్రమైన సైనిక చర్యలు తప్పవని వాషింగ్టన్ కౌంటర్ వార్నింగ్ ఇస్తోంది. ఈ పరిణామాలు భవిష్యత్తులో పెను యుద్ధానికి దారితీసే అవకాశాలు ఉన్నాయని అంతర్జాతీయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇడుపులపాయలో జగన్ నివాళి

మొదటిపేజీ తరువాయి

ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంజలి ఘటించారు. తన తల్లి వైఎస్ విజయమ్మ, భార్య భారతి, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వైఎస్సార్ సమాధిని పుష్పగుచ్ఛాలతో అలంకరించి, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహానేతను స్మరించుకుంటూ వారు అంజలి ఘటించారు.2004 నుంచి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి, 2009 సెప్టెంబర్ 2న 'రచ్చబండ' కార్యక్రమానికి వెళ్తూ నల్లమల అటవీ ప్రాంతంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన మరణించి 17 ఏళ్లు గడుస్తున్నా, ప్రజలు ఆయన్ను నేటికీ స్మరించుకుంటూనే ఉన్నారు.

ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు బీజేపీ కీలక బాధ్యతలు

మొదటిపేజీ తరువాయి

'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా ఆయనను నియమించింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ, ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో విస్తృత ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు.ప్రజాసేవ, దేశాభివృద్ధి సహా 'వికసిత్ భారత్2047' సంకల్పాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా 'ఆశీర్వాద్ కా దియా', 'నమో సేవా గాథ', 'ఆంగన్ కా ఉత్సవ్', 'కహానీ బద్లావ్ కి', 'సేవా జ్యోతి యాత్ర' వంటి వినూత్న ప్రజా భాగస్వామ్య సేవలను ప్రజల ముందుకు తీసుకురానున్నారు. దక్షిణాదిలోని అన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాల సమన్వయం, అమలు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి సత్యకుమార్ దగ్గరుండి చూడనున్నారు. ఈ పర్యటనలో భాగంగా తమిళనాడులోని తిరుచిరాపల్లిలో జరగనున్న రాష్ట్రవ్యాప్త వర్క్ షాప్ కు మంత్రి సత్యకుమార్ హాజరవుతున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సేవా సంకల్ప్ అభియాన్‌ను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ, వ్యూహాలపై ఆయన అక్కడ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు.

జేఎన్టీయూలో నూతన హాస్టళ్లను ప్రారంభించిన మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి

శిలాఫలకాన్ని మంత్రి లోకేశ్ ఆవిష్కరించారు. అనంతరం గౌతమి, కృష్ణవేణి, నాగార్జున పేర్లతో నిర్మించిన మూడు హాస్టల్ భవనాలను రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం తర్వాత హాస్టల్ ప్రాంగణాన్ని, గదులను కలియతిరిగి విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు. అంతకుముందు కళాశాల ప్రాంగణానికి విచ్చేసిన మంత్రి లోకేశ్ కు యూనివర్సిటీ యాజమాన్యం, విద్యార్థులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్‌తో పాటు రాజ్యసభ ఎంపీ భాష్యం రామకృష్ణ, నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జీవీ ఆంజనేయులు, జూలకంటి బ్రహ్మారెడ్డి, భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. అలాగే, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ వి.సంజనా సిమ్హా, జేఎన్టీయూకే వైస్ ఛాన్సలర్ సీఎస్ఆర్కే ప్రసాద్, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్ బీటీ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

కల్పనకు సంబంధించి పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చలు జరిపారు.

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026'కు రాజ్ నాథ్ సింగ్ ను ముఖ్య అతిథిగా సీఎం ఆహ్వానించారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌లో భాగమైన డిఫెన్స్ ఎక్స్‌పోలో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర వద్ద ప్రతిపాదించిన డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి కేటాయించాలని కోరారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం పునరుద్ధరణ అంశాన్ని రాజ్‌నాథ్ దృష్టికి తీసుకెళుతూ.. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 750 ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని, అవసరమైతే మరో 750 ఎకరాలు సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

అనంతరం పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడితో సమావేశమైన రేవంత్ రెడ్డి... రాష్ట్రంలోని విమానాశ్రయాల విస్తరణ, అభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఆదిలాబాద్, వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయాల పనులను వేగవంతం చేయాలని, కొత్త విమానాశ్రయాల ప్రతిపాదనలకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి వెంట మంత్రి గడ్డం వివేక్, ఎంపీలు మల్లు రవి, బలరామ్ నాయక్, అనిల్ కుమార్ యాదవ్ తదితర నేతలు ఈ భేటీలలో పాల్గొన్నారు.

అయోధ్య రామ మందిరానికి కొత్త సీఈఓ..

రామ మందిరానికి తొలి సీఈఓగా జీతేంద్ర మిశ్రా ఎంపిక

అయోధ్య రామ మందిరం పరిపాలనకు తొలి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జీతేంద్ర మిశ్రాను నియమించే అవకాశం ఉంది. 5 వేల మందికి పైగా దరఖాస్తుదారుల నుంచి ఆయన్ను ఎంపిక చేసినట్లు సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. భారత వైమానిక దళంలో పలు కీలక కమాండ్ బాధ్యతలు నిర్వహించిన జీతేంద్ర మిశ్రా.. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో వెస్టర్న్ కమాండ్ చీఫ్‌గా పనిచేశారు.శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ బుధవారం కీలక సమావేశం నిర్వహించనుంది. ఈ భేటీలో 12 అంశాలపై చర్చించనున్నారు. ఇందులో రామ మందిరానికి తొలి సీఈఓ నియామకం ప్రధాన అంశంగా ఉంది. సీఈఓకు విస్తృత పరిపాలనా అధికారాలు కల్పించేలా ట్రస్ట్ డీడ్‌లో మార్పులు చేయాలని కూడా నిర్ణయించే అవకాశం ఉంది.2020 ఫిబ్రవరి 5న ట్రస్ట్ ఏర్పాటైన తర్వాత డీడ్‌లో మార్పులు చేయడం ఇదే తొలిసారి కానుంది. మందిరంలో విరాళాల అక్రమాల ఆరోపణలు, సమర్పణల నగదు మాయం వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ట్రస్ట్ నిర్వహిస్తున్న మూడో సమావేశం ఇది. ఈ వ్యవహారం నేపథ్యంలో ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ రాజీనామా చేశారు.

మందిరం పరిపాలనను మరింత ప్రొఫెషనల్‌గా, పారదర్శకంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి సీఈఓ అవసరమని రామ మందిర నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా గతంలో పేర్కొన్నారు. సీఈఓ ప్రభుత్వ జోక్యం లేకుండా పనిచేస్తారని, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శికి నివేదిస్తారని సమాచారం.

సీఈఓకు చట్టపరమైన, పరిపాలనా, ఆర్థిక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. సంస్థకు అవసరమైన విధానాలు, వ్యవస్థలు, నిర్వహణ పద్ధతులను రూపొందించడం, ట్రస్ట్ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం, చట్టపరమైన నిబంధనలను పాటించేలా చూడటం వంటి బాధ్యతలు కూడా ఆయన పరిధిలోకి రానున్నాయి. సంస్థ భవిష్యత్ అభివృద్ధి, సమర్థవంతమైన నిర్వహణలో సీఈఓ అత్యున్నత కార్యనిర్వాహక అధికారిగా వ్యవహరించనున్నారు.మందిర భద్రత కోసం శాశ్వత స్థానిక భద్రతా సమన్వయ కమిటీ ఏర్పాటు అంశం కూడా సమావేశం అజెండాలో ఉంది. ట్రస్ట్‌కు అధికారిక మీడియా ప్రతినిధిని నియమించే అంశంపైనా చర్చించనున్నారు.విరాళాల అక్రమాల ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ పురోగతిని కూడా ట్రస్ట్ సమీక్షించనుంది. ఈ కేసుకు సంబంధించిన సుప్రీంకోర్టు విచారణ స్థితిపైనా చర్చ జరగనుంది. విరాళాల అక్రమాల ఆరోపణలపై ఉత్తరప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేసిన మరుసటి రోజు, జూన్ 26న చంపత్ రాయ్, ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా రాజీనామా చేశారు.తొలి సీఈఓ నియామకం, ట్రస్ట్ డీడ్‌లో మార్పులతో రామ మందిర పరిపాలనలో కొత్త విధానాలకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంది.

నాపై కాదు.. ముందు రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోండి

మొదటిపేజీ తరువాయి

సరికాదని సురేఖ స్పష్టం చేశారు. మహిళలు స్వతంత్రంగా జీవించాలని రాహుల్ గాంధీ ఎప్పుడూ చెబుతుంటారని అన్నారు. తన కుమార్తెను తీవ్రంగా రెచ్చగొట్టడం వల్లే ఆమె ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని చెప్పారు. పార్టీలో బీసీలకు ఒక న్యాయం... రెడ్డి సామాజిక వర్గాలకు మరో న్యాయమా? అని ప్రశ్నించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు ఎంతోమంది అనుచిత వ్యాఖ్యలు చేసినా చర్యలు తీసుకోలేదని, కేవలం బీసీలనే టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.పదేళ్లు తానే సీఎంగా ఉంటానని రేవంత్‌రెడ్డి సొంతంగా చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం? అని సురేఖ ప్రశ్నించారు. రాష్ట్ర కేబినెట్‌లోని పలువురు మంత్రులపై అనేక ఆరోపణలు ఉన్నాయని.. రేవంత్ పాలనపై మంత్రులు, సీనియర్ నేతల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు తనను రాజీనామా చేయమని అధిష్ఠానం కోరలేదని, జరిగిన పరిణామాలన్నింటినీ రాతపూర్వకంగా హైకమాండ్‌కు నివేదించినట్లు తెలిపారు.

వైఎస్సార్ ఆశయాల సాధనకు కృషి చేస్తాం

ఘనంగా వైఎస్సార్ వర్ధంతి





రామకుప్పం, సెప్టెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):

మహానేత, తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడు కీర్తిశేషులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కుప్పం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.

రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు వైఎస్సార్ కృషి ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు పెన్నన్ల పెంపు, ఉచిత బియ్యం, జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు వైఎస్సార్ కృషి చేశారని గుర్తుచేశారు.వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై పోరాడుతామని, వైఎస్సార్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. జగనన్న సైన్యంగా జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి నడుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, వృద్ధులు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోట్లాది కుటుంబాల్లో వెలుగులు నింపిన డాక్టర్ వై యస్, రాజశేఖర్ రెడ్డి

పాణ్యం ప్రతినిధి సెప్టెంబర్ 02,(ప్రజా రిపబ్లిక్ న్యూస్),



మండల కేంద్రంలోని దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా మహానేత వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి, నంద్యాల అసెంబ్లీ పరీశలకులు సద్దల సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోట్లాదిమంది జీవితాల్లో వైఎస్ఆర్ వెలుగులు నింపిన మహా నేత అని కొనియాడారు. వైయస్సార్ పాలనలో రాజన్న రాజ్యం తో పాటు పాడి పంటలు పుష్కలంగా పండాయని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి సంక్షేమ మార్గంలో నడిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హుస్సేన్ బి, పార్టీ మండలాధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పార్వతమ్మ, మండల కో ఆప్షన్ మెంబెర్ జాకీర్, వైసిపి నాయకులు పబ్లిసిటీ వింగ్ రాష్ట్ర కార్యదర్శి చందమామ బాబు,వడ్డుగండ్ల రాముడు, పిన్నపురం సత్యాలు, మాజీ సర్పంచ్ భర్త మేకల స్వామి,కొణిదెడు అశోక్ రెడ్డి, కొణిదెడు కృష్ణారెడ్డి, పాణ్యం ఎల్లా గౌడ్, భూపానపాడు రామచంద్రుడు, పిన్నపురం ఎల్లా కృష్ణ, మాజీ వార్డ్ మెంబెర్ టైలర్ బాషా, బొజ్జన్న, సుబ్రహ్మణ్యం, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి.

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్



దివంగత మహానేత డా. వైయస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్నటువంటి డా. వైయస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి.అనంతరం జరిగిన మీడియా సమావేశంలో గుంగుల బ్రిజేంద్ర రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా వున్న సమయంలో రైతులకు ఉచిత కరెంట్, పేద ప్రజలకు పెన్షన్ పెంపు రాష్ట్రం లో జల యజ్ఞం మొదలుపెట్టి ప్రాజెక్టులను కట్టి రాష్ట్రాన్ని సస్యషామలం చేసి రైతుల కన్నీళ్లు తుడిచి రైతు బాంధావుడిగా పేరు గడించాడు. 108 అంబులెన్సులు అంటే గుర్తుకు వచ్చేది వైస్సార్ ఎంతో మంది పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ ద్వారా పునర్జన్మ ఇచ్చిన దేవుడిగా రాష్ట్ర ప్రజలందరూ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ని గుండెలలో పెట్టుకున్నారు అని అలాంటి గొప్ప నేతను స్మరించుకుంటూ అలాంటి మహా నేత కు ఆళ్లగడ్డ ప్రజలందరి తరుపున ఘనంగా నివాళి అర్పిస్తున్నామని అన్నారు.

వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కి భూమా కిషోర్ రెడ్డి నివాళి

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి ఈ సందర్భంగా భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మరణం లేని మహా నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కోట్లాది మంది ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహా నాయకుడు దివగంత మాజీ ముక్యమంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆ మహా నేత వర్ధంతిని పురస్కరించుకొని నేడు రాష్ట్ర వ్యాప్తంగా అయన అభిమానులు, ముఖ్యంగా పేద ప్రజలు, రైతులు ఆ మహా నేత లేని లోటును గుర్తు చేసుకుంటూ ఈ రోజు ఘనంగా నివాళి అర్పిస్తున్నారని. ప్రజల సంక్షేమమే ద్యేంగా పాలన చేశారని ఆరోగ్య శ్రీ, ఫీజ్ రీంబర్స్ మెంట్, ఉచిత కరెంట్, సాగు నీటి ప్రాజెక్ట్ లు నిర్మశించి రైతులకు రైతు బాశీధావుడిగా పేరు తెచ్చుకున్నాడని అలాంటి గొప్ప జెననేత అందరి గుండెల్లో ఎప్పటికి నిలిచే ఉంటాడని డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను కొనియాడారు.

తప్పిపోయిన బాలికను తల్లి తండ్రులకు అప్పగించిన ఆళ్లగడ్డ పోలీసులు

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ టౌన్ సి ఐ జి. వి.నాగరాజారావు తెలిపిన వివరాల ప్రకారం కర్నూల్ కు చెందిన భార్య భర్త తమ 3సంవత్సరాలపాపతో కలిసి ఆళ్లగడ్డ లో వున్న తమ బంధువులఇంట్లో శుభాకార్యానికి వచ్చి తిరిగి కర్నూల్ కు వెళ్ళడానికి ఆళ్లగడ్డ ఆర్ టి సి బస్ స్టాండ్ కు చేరుకొని బస్ ఎక్కే సమయం లో తమ పాప కనిపించక పోవడంతో ఆళ్లగడ్డ పట్టణ పోలీస్ అధికారులకు సమాచారం అందించడం తో వెంటనే స్పందించిన పట్టణ సి ఐ జి. వి. నాగరాజారావు, పట్టణ ఎస్ ఐ బి.చిన్న పీరయ్య తమ సిబ్బంది తో కలిసి ఆర్ టి సి బస్ స్టాండ్ లో వున్న సి సి కెమెరాలను పరిశీలించి పాప ఒంటరిగా నంద్యాల బస్ లో ఎక్కి వెళ్లిందని నిర్దారిశీచుకొని ఆ బస్ డ్రైవర్, కశీడక్టర్ లకు విషయం చెప్పి పాపను క్షమంగా తిరిగి తీసుకొని వచ్చి పాపను తల్లి తండ్రులకు అప్పగించారు పాపను తమకు అప్పగించిన పట్టణ సి ఐ.జి. వి.నాగరాజారావు కు పట్టణ ఎస్ ఐ. బి. చిన్న పీరయ్య కు పాప తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆళ్లగడ్డలో ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు.







ఆళ్లగడ్డ సెప్టెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్

ఆళ్లగడ్డ పట్టణంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మైలేరి మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని టీఎస్ ఫంక్షన్ హాల్ నుండి జనసేన జెండాలతో బైక్ ర్యాలీ ప్రారంభమై నాలుగు రోడ్ల కూడలి, టీవీ రోడ్ మీదుగా పాత బస్టాండ్, పడకండ్ల బ్రిడ్జి వరకు, తిరిగి అక్కడి నుండి టీఎస్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్ వరకు చేరుకుంది. ఫంక్షన్ హాల్ నందు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనేకమంది జనసేన కార్యకర్తలు రక్తదానం చేశారు. పవన్ కళ్యాణ్ చిత్రంతో కూడిన కేకును మైలేరి మల్లయ్య కట్ చేసి పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ఈ దినం యువజన విభాగాన్ని ప్రారంభించడం సంతోషకరమని యువత అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో యువజన విభాగాన్ని ప్రారంభించారన్నారు అలాగే యూత్ ఫోర్స్ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షుడు పశుపుల నరేంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, యువజన విభాగాన్ని ప్రారంభించి యువతను ప్రోత్సహించడం పవన్ కళ్యాణ్ కి యువతపై ఉన్న నమ్మక మన్నారు ఆయన నమ్మకాన్ని నిలబెడుతూ యువతను పార్టీ సేవల అభివృద్ధిలో ప్రజాసేవలో ముందుకు తీసుకెళ్తామన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి నుండి అనేకమంది జనసైనికులు ఈ కార్యక్రమంలో పాల్గొని పవన్ కళ్యాణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్



ఆళ్లగడ్డ పట్టణంలోని వైపీపీఎం గవర్నమెంట్ హై స్కూల్ క్రీడా మైదానంలో శ్రీ సోమల రమణారెడ్డి ఆర్ ఆర్ అకాడమీ క్రీడాకారులు శిక్షణ తీసుకుంటున్నారు .

ఈ క్రీడాకారులలో చాలా మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి అథ్లెటిక్స్, క్రికెట్ , ఫుట్బాల్, రెజ్లింగ్,, హ్యాండ్ బాల్ వివిధ క్రీడా పోటీలలో పథకాలను సాధించారు.వీరి లోని క్రీడా సక్తిని గమనించిన కోచ్ సుబ్బారాయుడు తన స్నేహితులు,మరియు గతంలోక్రీడాకారులైనటువంటి, సుభాష్ , రియల్ ఎస్టేట్ వ్యాపారి జయరాం , గురు స్వామి (గురు) ఎల్ ప్రతాప్,, కృష్ణ సుబ్రహ్మణ్యం, శ్రీను స్నేహితులు. అందరూ కలసి క్రీడాకారులనుప్రోత్సహించాలి అనే సంకల్పంతో సుభాష్ కూతురు నాగ దివ్య శ్రీ జ్ఞాపకార్థం 32 జతల ట్రాక్ షూట్స్ ను 25వేల రూపాయలు విలువైన క్రీడాకారులకు అందించారు.ఈ సందర్భంగా ఎల్ సుభాష్ మాట్లాడుతూ తన కూతురు నాగ దివ్యశ్రీ కి క్రీడలు అంటే చాలా ఇష్టమని కాలేజీలో కూడా వివిధ క్రీడలలో పాల్గొనేది అని అనారోగ్య కారణంగా నా కూతురు స్వర్గస్తులైనారుఅందుకే

నాగ దివ్యశ్రీ పుట్టినరోజు సందర్భంగా క్రీడాకారులకు మా స్నేహితులందరము కలిసి క్రీడాకారులకు ట్రాక్ షూస్ అందజేస్తున్నామని అన్నారు జయరాం మాట్లాడుతూ ఎద్దుల పాపమ్మ క్రీడా మైదానంలో 1993 సంవత్సరం నుండి 2002 సంవత్సరం వరకు ఇదే మైదానంలో ఫుట్బాల్ క్రికెట్, ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో సీనియర్ క్రీడాకారులు కలసి నిత్యముఆడుకునేవారమని

ఆ రోజుల్లో మాకు శిక్షణ ఇచ్చేటువంటి వారు లేరని

ఎటువంటి షూ లేకుండా ఆడుకునే వారమని క్రీడాకారులకుతెలియజేశారు.ప్రస్తుత కాలంలో మీరు ఎంతో అదృష్టవంతులు అని మామిత్రుడుసుబ్బరాయుడు ఆళ్లగడ్డలోక్రీడాకారులకు మంచి శిక్షణ ఇచ్చి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పథకాలను సాధిస్తున్నారు. అంటే మేమెంతో గర్విస్తున్నాము

గతంలో క్రీడాకారులమైన మేము క్రీడాకారులను ప్రోత్సహించాలి అని అందరము కలిసి ఈమంచి కార్యానికి శ్రీకారం చుట్టాము అని అన్నారు.

ఎల్ ప్రతాప్ మాట్లాడుతూ

ఆళ్లగడ్డ లో ఉన్నటువంటి క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు మా మిత్ర బృందం చేస్తామన్నారు.

రైతులను మోసం చేస్తున్న సెయిల్ సోలార్ కంపెనీ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలి

రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం డబ్బులు మరియు లీజు ఒప్పందం డబ్బులు వెంటనే ఇవ్వాలి.-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

ఆళ్లగడ్డ సెప్టెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్





ఆళ్లగడ్డ తాలూకా ఉయ్యాలవాడ మండలం గోవిందపల్లె గ్రామంలో రైతులను మోసం చేస్తున్న సెయిల్ సోలార్ కంపెనీ యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకొని రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం డబ్బులు మరియు లీజు ఒప్పందం డబ్బులు వెంటనే ఇవ్వాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రైతులు ఉయ్యాలవాడ మండలంలోని గోవిందపల్లె గ్రామంలో ఉన్న సెయిల్ సోలార్ కంపెనీ ఆఫీసు.ముందు బైఠాయించారు.

నంద్యాల మరియు కడప జిల్లాలోని గోవింద పల్లె, కల్వటాల, పాంపల్లి గ్రామాల రైతులు ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి . రామ చంద్రుడు, జిల్లా అధ్యక్షుడు ఏ .రాజశేఖర్, ఉపాధ్యక్షుడు వి .సుబ్బారాయుడు, మరియు గోవింద పల్లె గ్రామం మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,కల్వటాల గ్రామ పెద్దలు, రైతు నాయకులు మునగాల శ్రీనివాసరెడ్డి,గుండ్లకుంటశ్రీనివాసులు,తలారి మధు కుమార్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో సోలార్ వల్ల భూములు కోల్పోయిన రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మరియు గ్రామ రైతు పెద్దలు మాట్లాడుతూ రెండు జిల్లాల పరిధిలో సుమారు 2000 ఎకరాల రైతుల పట్టా భూములు మరియు డికెటి ఉన్న భూములను ఎకరా 8 లక్షల నుండి 16 లక్షల వరకు రేటుకు కొనుగోలు చేస్తామని అడ్వాన్సుగా కొంత డబ్బులు చెల్లించి పూర్తి రిజిస్టర్ చేయించుకుని ఇప్పటికీ మిగిలిన డబ్బులు చెల్లించకుండా సోలార్ కంపెనీ వాళ్ళు రైతులను ఇబ్బందిపెడుతున్నారన్నారు. అలాగే 29 సంవత్సరాల 11 నెలలకు లీజు ఒప్పందంతో ఎకరాకు 32వేల రూపాయలు కౌలుగా చెల్లిస్తామని గత మూడు సంవత్సరాల క్రితం పైన ఒప్పందాలు చేసుకున్నారని, అలాగే ఎలాంటి ఒప్పందాలు చేసుకోకుండా,కొనుగోలు చేయకుండా చాలామంది రైతుల భూములలో సోలార్ ప్లేట్లను బిగించి ఉత్పత్తి చేసుకుంటున్నారన్నారు.

గత మూడు సంవత్సరాల క్రితం నుండి రైతులు కంపెనీల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్న వారికి చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా,విభజించు పాలించు పద్ధతిలో రైతుల మధ్య అనైక్యత సృష్టిస్తూ మధ్యదళారులను ,పోలీసులను ఉపయోగించుకుని రైతుల పైన దౌర్జన్యం చేయడం చాలా అన్యాయమని అన్నారు. ఎలాంటి గ్రామసభలు జరుపుకుండా, రైతులకు నోటీసులు ఇవ్వకుండా, దళితుల అభిప్రాయాల్ని పట్టించుకోకుండా చట్ట విరుద్ధంగా ,దౌర్జన్యంగా భూములు తీసుకుంటున్న జిల్లాల కలెక్టర్లు, మరియు ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రైవేట్ సోలార్ ఋూజూ కంపెనీ యాజమాన్యం పైన వెంటనే ప్రభుత్వం చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

కంపెనీ యాజమాన్యం వారు రైతుల వద్దకు వచ్చి రైతాంగానికి ఇవ్వాల్సిన నష్టపరిహారం,లీజు ఒప్పంద డబ్బులు వెంటనే చెల్లించే వరకు, భూములు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించే వరకు తాము కంపెనీ గేటు ముందే కూర్చుంటామని బిస్మించి కూర్చున్నారు. ఈ సందర్భంగా కడప జిల్లా సిఐ మరియు పెద్ద ముడియం ఎస్ ఐ,ఉయ్యాలవాడ పోలీస్ యంత్రాంగం అందరూ రైతులని లోపలికి వెళ్లకుండా అడ్డుకోవడంతో పెద్ద ఎత్తున రైతాంగం కంపెనీ యాజమాన్య రైతుల వద్దకు రావాలని నినాదాలు ఇవ్వగా పోలీస్ అధికారులు వెంటనే కంపెనీ యాజమాన్యంతో ఫోన్లో సంభాషణలు జరిపారు. యాజమాన్యం రెండు రోజుల్లో వస్తానని ఫోన్లో చెప్పగా అందుకు రైతులు ఒప్పుకోలేదు. వెంటనే ఆందోళన జరుగుతున్న స్థలం వద్దకే యాజమాన్యం వచ్చి మీడియా సమక్షంలో సమస్యలు పరిష్కరిస్తేనే ఇక్కడి నుంచి వెళ్తాం అంటూ గేటు ముందు టెంట్ వేసుకుని కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ రైతులు గంగమ్మ, కళావతి తో పాటు గ్రామాల రైతులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు సురేష్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోయాలుక్కాస్ చైర్మన్ లకు పల్లె ఘన స్వాగతం







అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):

ప్రముఖ జోయాలుక్కాస్ సంస్థ చైర్మన్ శ్రీ జాయ్ అలుక్కాస్ అనంతపురం నగరానికి విచ్చేశారు. ఆయనతో పాటు వచ్చిన సంస్థ ప్రతినిధులకు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి తదితరులు సాదర స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా జాయ్ అలుక్కాస్‌ను పల్లె కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా స్వాగతించారు. అనంతపురం పర్యటనకు వచ్చిన ఆయనతో స్థానిక పరిస్థితులు, వివిధ అంశాలపై కొద్దిసేపు చర్చించారు. ఈ సందర్భంగా పరస్పరం ఆత్మీయ పలకరింపులు చోటుచేసుకున్నాయి.అనంతపురం ప్రాంతానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, సంస్థల ప్రతినిధులు రావడం ద్వారా జిల్లాలోని వ్యాపార, పారిశ్రామిక రంగాలకు మరింత ప్రోత్సాహం లభించే అవకాశం ఉందని పలువురు పేర్కొన్నారు. జాయ్ అలుక్కాస్ పర్యటన సందర్భంగా ఆయన వెంట వచ్చిన ప్రతినిధులను కూడా పల్లె కుటుంబ సభ్యులు ఆత్మీయంగా పలకరించి స్వాగతం పలికారు.కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, జోయాలుక్కాస్ సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/67888

వైఎస్ఆర్ ఆశయాల సాధనకు కృషి చేస్తాం


జలయజ్ఞంతో నేడు అన్ని ప్రాంతాలకు నీరు

జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైయస్సార్

బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్

సేవా కార్యక్రమాలు చేపట్టిన వైయస్సార్సీపి శ్రేణులు



అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):
మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తామని వైఎస్సార్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా బుధవారం అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయం, జెడ్పీ ఆవరణలోని వైఎస్ఆర్ విగ్రహాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

సంక్షేమ పథకాలతో రైతులు, విద్యార్థులకు అండ

ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పెన్నిధిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. “ మహాప్రస్థానం “ పేరుతో సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్నారని గుర్తుచేశారు. 2004లో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలి సంతకం ఉచిత విద్యుత్ ఫైలుపై చేసి రైతు పక్షపాతిగా నిలిచారని తెలిపారు.ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలతో పేదలు, రైతులు, విద్యార్థులకు అండగా నిలిచారని కొనియాడారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ఆర్‌కు దక్కుతుందని అన్నారు.

రూ.1.33 లక్షల కోట్లతో 86 సాగునీటి ప్రాజెక్టులు

గోదావరి, కృష్ణా జలాలను ప్రతి ఎకరాకు అందించాలనే లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రూ.1.33 లక్షల కోట్లతో 86 సాగునీటి ప్రాజెక్టులను జలయజ్ఞం ద్వారా చేపట్టిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆయన ఐదేళ్ల పాలనలో 16 ప్రాజెక్టులు పూర్తికాగా, మరో 26 ప్రాజెక్టులను పాక్షికంగా పూర్తి చేశారని పేర్కొన్నారు.

లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్య

దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్సీపీ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ అన్నారు. వైఎస్సార్ 17వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి సూచనల మేరకు సర్వజన ఆసుపత్రికి ఉపయోగపడే వివిధ వైద్య పరికరాలను అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలం మారినా, రాజకీయాలు.. ప్రభుత్వాలు మారినా ప్రజల హృదయాల్లో వైఎస్సార్ స్థానం మాత్రం చెరగనిదని పేర్కొన్నారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే సంకల్పంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్య అందేలా చేశారని గుర్తు చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఆలోచనతో ఉచిత విద్యుత్, జలయజ్ఞం, రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలతో రైతులకు అండగా నిలిచారని తెలిపారు.



సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్లేందుకు జగన్ కృషి

అదేవిధంగా పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ, 108, 104 వంటి పథకాలను తీసుకొచ్చి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులు, పేదల సంక్షేమానికి పలు పథకాలను అమలు చేసి సమాజంలోని అన్ని వర్గాలకు అండగా నిలిచిన ఘనత వైఎస్సార్‌కే దక్కుతుందని రమేష్ గౌడ్ పేర్కొన్నారు.వైఎస్సార్ ఆశయాలను కొనసాగించే దిశగా వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేశారని అన్నారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు జగన్ కృషి చేశారని తెలిపారు. వైఎస్సార్ పేరుతో ఉన్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఘనతను ఇతరులు తమ ఖాతాలో వేసుకోవడాన్ని ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు.వైఎస్సార్ నమ్మిన వ్యక్తుల కోసం విలువలు, విశ్వసనీయతతో అండగా నిలిచే నాయకుడిగా రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. భవిష్యత్తులోనూ యువత వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్ చూపిన ప్రజాసేవా మార్గంలో తమ పోరాటం, సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని బీసీ రమేష్ గౌడ్ స్పష్టం చేశారు.



వైద్య చికిత్సలకు అవసరమైన పరికరాలు అందజేత

అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి వద్ద అన్నదానం చేపట్టారు. బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆస్పత్రిలో వైద్య చికిత్సలకు అవసరమైన పరికరాలు అందించారు. వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రంగస్వామినగర్‌లోని స్పందన అనాథ ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తపోవనంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

గుంతల రోడ్లకు మోక్షం

రూ.3.40 కోట్లతో రహదారి నిర్మాణానికి భూమిపూజ

గత ఐదేళ్లలో రోడ్లకు పడ్డ గుంతలు కూడా పూడ్చలేదు -వైసీపీ పై ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శలు





రాప్తాడు/కనగానపల్లి, సెప్టెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):
గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రహదారుల నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, కనీసం రోడ్లకు పడ్డ గుంతలను కూడా పూడ్చలేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విమర్శించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా కనగానపల్లి మండల పరిధిలో రూ.3.40 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 8 కిలోమీటర్ల నూతన రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పరిటాల సునీత భూమిపూజ చేశారు.

గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగం ఈ రవాణా సౌకర్యం

ధర్మవరంకళ్యాణదుర్గం ప్రధాన రహదారి నుంచి యలక్కుంట్ల మీదుగా భద్రాపురం గ్రామం వరకు ఈ రహదారిని నిర్మించనున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే యలక్కుంట్ల, నెమలివరం, బద్దలాపురం తదితర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, వ్యవసాయ పనుల నిమిత్తం రాకపోకలు సాగించే రైతులు, మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల కోసం వచ్చే ప్రజలకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా మారనుందని ఎమ్మెల్యే తెలిపారు.

రహదారి నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు

ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో నిర్మించిన తారు రోడ్డు పూర్తిగా దెబ్బతిని అడుగడుగునా గుంతలు ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారేదన్నారు. రోడ్డు మరమ్మతులు చేయాలని స్థానికులు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ గత ఐదేళ్ల పాలనలో కనీసం ప్యాచ్‌వర్క్ కూడా చేపట్టలేదని ఆరోపించారు. దీంతో రహదారి మరింత అధ్వానంగా మారిందన్నారు.స్థానిక ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని రహదారి నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయించేందుకు తాను ప్రత్యేక చొరవ తీసుకున్నానని ఎమ్మెల్యే సునీత తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

కనగానపల్లికి ప్రత్యేక ప్రాధాన్యత

కనగానపల్లి మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా రహదారుల నిర్మాణం, మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యం ఉంటేనే వ్యవసాయం, విద్య, వైద్యం, వ్యాపారం తదితర రంగాల్లో ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని, ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని సునీత తెలిపారు. నూతన రహదారి నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల సమస్యకు పరిష్కారం లభించనుందని చెప్పారు.
భూమిపూజ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రహదారి నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

సంక్షేమ ప్రదాత డాక్టర్ వైయస్సార్

-ఉమామహేశ్వర నాయుడు

డా. వైయస్సార్ ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర -తండ్రిని మించి అభివృద్ధికి పెద్దపీట : జగన్





కళ్యాణదుర్గం సంక్షేమం, సెప్టెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):
సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ అమలు చేసిన అనేక పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని అన్నారు.కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వైఎస్సార్ 17వ వర్ధంతి కార్యక్రమానికి ఉమామహేశ్వర నాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతను స్మరించుకున్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది

అనంతరం ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేసి పేదలు, రైతుల జీవితాల్లో భరోసా నింపిన నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు.వైఎస్సార్ పాలనలో సంక్షేమంతో పాటు సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేశారని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. పేద కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పించడంతో పాటు రైతులకు ఉచిత విద్యుత్ అందించడం, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేశారని తెలిపారు. అందుకే ఆయనను ప్రజలు ఇప్పటికీ ఆప్యాయంగా స్మరించుకుంటున్నారని అన్నారు.
వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేశారని ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు.

నాయకుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడిగా వైఎస్సార్ నిలిచిపోయారని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం విమర్శలను అణచివేసే ధోరణికి పాల్పడటం సరికాదన్నారు. ప్రజల గొంతుకను వినకుండా, సమస్యలను పక్కనపెట్టి విమర్శలను అణగదొక్కే విధానం కొనసాగితే ప్రజలే తగిన సమయంలో తగిన సమాధానం చెబుతారని అన్నారు.వైఎస్సార్ ఆశయాలు, ఆయన చూపిన సంక్షేమ బాటను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల కోసం పనిచేసిన నాయకుల సేవలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానేత వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు.

అనంతలో పవన్ ప్రభంజనం

అట్టహాసంగా జనసేనాని జన్మదిన వేడుకలు -ఆర్ట్స్ కళాశాల నుంచి నగర వీధుల్లో భారీ బైక్ ర్యాలీ

అనంత కన్వెన్షన్ హాల్‌లో అంబరాన్నంటిన సంబరాలు





అనంతపురం సంక్షేమం, సెప్టెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):
జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు అనంతపురం జిల్లా కేంద్రంలో అట్టహాసంగా జరిగాయి. జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, అహుడ చైర్మన్ టి.సి. వరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు జనసైనికులు, యువత, వీరమహిళలు, పార్టీ నాయకులు, పవన్ కల్యాణ్ అభిమానులు భారీగా తరలివచ్చారు.జై పవన్ కల్యాణ్, జై జై జనసేన నినాదాలతో జిల్లా కేంద్రం మార్మోగింది.

ఆర్ట్స్ కళాశాల నుంచి భారీ బైక్ ర్యాలీ

పవన్ కల్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఆర్ట్స్ కళాశాల నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టి.సి. వరుణ్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో జనసైనికులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. జనసేన జెండాలు చేతబూని, పార్టీ నినాదాలు చేస్తూ నగరంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ సాగింది. పలుచోట్ల అభిమానులు, ప్రజలు ర్యాలీని ఆసక్తిగా తిలకించారు. పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా నగరంలో పండుగ వాతావరణం నెలకొంది.

కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా వేడుకలు

అనంతరం అనంత కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. నగర అధ్యక్షుడు పొదిలి బాబురావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారీ కేక్‌ను కట్ చేసి పవన్ కల్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టి.సి. వరుణ్, రాష్ట్ర కార్యక్రమాల కమిటీ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్, రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత, జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి, అంకె ఈశ్వరయ్య తదితర నాయకులు కేక్ కట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

“ జనసేన జై కొట్టు “ లోగో ఆవిష్కరణ

ఈ సందర్భంగా “ జనసేన జై కొట్టు “ లోగోను ఆవిష్కరించారు. లోగో ఆవిష్కరణతో కార్యక్రమ ప్రాంగణంలో పార్టీ శ్రేణుల ఉత్సాహం మరింత పెరిగింది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జనసేన అధినేతకు శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కల్యాణ్ నాయకత్వం, పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలపై జనసేన పోరాటాలను నాయకులు ఈ సందర్భంగా ప్రస్తావించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో టి.సి. వరుణ్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనసేన బలోపేతంలో యువజన విభాగం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో మరింతగా భాగస్వాములను చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పవన్ కల్యాణ్ ఆశయాలు, జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వేడుకలకు భారీగా తరలివచ్చిన జనసైనికులు, పార్టీ శ్రేణులు, వీరమహిళలు, పవన్ కల్యాణ్ అభిమానులకు నిర్వాహకులు ప్రత్యేక భోజన వసతి ఏర్పాటు చేశారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలతో జనసేన శ్రేణులు పవన్ కల్యాణ్ జన్మదినాన్ని పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.



పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం

పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు జిల్లాలో జనసేన శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపాయి. బైక్ ర్యాలీ నుంచి కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ప్రధాన కార్యక్రమం వరకు ప్రతి చోటా జనసైనికుల సందడి కనిపించింది. భారీగా తరలివచ్చిన యువతతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగింది. జనసేన అధినేతకు శుభాకాంక్షలు తెలుపుతూ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, జిల్లా, నగర కమిటీ నాయకులు, జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, యువజన విభాగం ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, పవన్ కల్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాములపాడులో ఘనంగా కామ్రేడ్ రామకృష్ణ 9వ వర్ధంతి సంతాప సభ



పాములపాడు సెప్టెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్:- రైతులు, కార్మికులు, నిరుపేదల గుండెల్లో గుడు కట్టుకున్న కామ్రేడ్ రామకృష్ణ 9వ వర్ధంతి సంతాప సభ ను స్థానిక మండల కేంద్రమైన పాములపాడు లోని, సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి.స్వామన్న అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ రామకృష్ణ చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఎం.సి.నారాయణ, సిపిఎం పార్టీ మండల నాయకులు ఎస్.బాలయ్య టి.వెంకటేశ్వరావు, ప్రజాసంఘాల నాయకులు కలిసి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ రామకృష్ణ పాములపాడు మండలంలోని, లింగాల గ్రామంలో జన్మించారని అన్నారు. ఆయన ఆత్మకూరు పరిసర ప్రాంతాలలో నిరుపేదలు, రైతులు, బడుగు బలహీన, తాడిత, పీడిత వర్గాల కొరకు నిరంతరం అలుపెరుగని అనేక పోరాటాలు చేశారని వారు గుర్తు చేశారు. ముఖ్యంగా లింగాల, ఇస్కాల, శివపురం గ్రామాల లిఫ్ట్ ఇరిగేషన్లను సాధించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని వారు తెలిపారు. అలాగే వెలుగోడు రిజర్వాయర్ కు వన్ ఆర్ తూము నిర్మించడంలో ముందుండి నడిపించి కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు. అంతే కాకుండా ఉమ్మడి కర్నూలు జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శిగా, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, రైత్వారి ఎడిటర్ గా పనిచేశారని పేర్కొన్నారు. ఆయన 2016, సెప్టెంబర్ నెలలో హఠాత్తుగా మరణించడం పార్టీకి, రైతు సంఘానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఏసేపు, రైతు సంఘం నాయకులు రాజు, టి.అశ్విని, టి.లోహిత్, ధనుష్, మాల మహానాడు నాయకులు అంకన్న, దక్క శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పండుగ ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలి

- పాణ్యం తహసిల్దార్ ప్రవీణ్ కుమార్.



పాణ్యం ప్రతినిధి సెప్టెంబర్ 02 (ప్రజా రిపబ్లిక్ న్యూస్) మండలంలో గణేష్ ఉత్సవమునికి సంబంధించి సమావేశం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అయిన జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి నాగరాజు మండల ఇన్చార్జి మండల స్థాయి అధికారులు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సిఐ కిరణ్ కుమార్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ నీరజాక్షి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంటు ఏఈ మండలంలోని వివిధ అధికారులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి కాబట్టి అందరూ కూడా చిన్న మట్టి విగ్రహాలను ప్రతిష్టించుకొని కలుషితం లేకుండా ఎలాంటి సమస్యలు లేకుండా గణేష్ పండుగను జరుపుకోవాలని కోరడమైనది అలాగే ప్రతి డిపార్ట్మెంట్ చేయవలసిన ఏర్పాట్లను కూడా ఇందులో చర్చించి ప్రజలందరూ సంతోషంగా పండుగ జరుపుకునే ఏర్పాటు చేసే విధంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందిం

మున్సిపల్ కమిషనర్‌గా సురేంద్ర బాధ్యతల స్వీకరణ



గుత్తి, సెప్టెంబరు 2 (రిపబ్లిక్ న్యూస్) :
గుత్తి పురపాలక సంఘం నూతన మున్సిపల్ కమిషనర్‌గా ఎన్.సురేంద్ర బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కమిషనర్‌గా విధులు నిర్వహించిన బి.జబ్బార్ మియా పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో సురేంద్రను నియమించారు.నెల్లూరు జిల్లా కావలి మున్సిపాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎన్.సురేంద్రను గుత్తి మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. ఈ మేరకు ఆయన బుధవారం గుత్తి మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది నూతన కమిషనర్‌కు అభినందనలు తెలిపారు.

పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా

ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.. బైక్ ర్యాలీ, రక్తదాన శిబిరం







కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 2)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని కర్నూలులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్, పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జి చింతా సురేష్ బాబు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.కర్నూలు నగరంలోని గణేష్ నగర్ నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయం బిర్లా కాంపౌండ్ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో జనసైనికులు ర్యాలీలో పాల్గొన్నారు.తదుపరి నంద్యాల రోడ్డులోని మెగా సిరి ఫంక్షన్ హాల్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అదే వేదికపై జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఆవిష్కరణ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా చింతా సురేష్ బాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుగుతున్నాయని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలనే ఆలోచనతో పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారని పేర్కొన్నారు. యువతకు కేవలం తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా 25 సంవత్సరాల మంచి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో జనసేన పార్టీని ఏర్పాటు చేశారని అన్నారు.పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగాన్ని, దాని లోగోను నాదెండ్ల మనోహర్ ఆవిష్కరించారని చింతా సురేష్ బాబు తెలిపారు. యువతను రాజకీయాల్లో భాగస్వాములను చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు తోళ్ళ మంజునాథ్, పీబీవీ సుబ్బయ్య, యాశపోగు బజారి, బోయ సుధాకర్, కటిక మహమ్మద్ షబ్బీర్, జగదీష్, ధరణి మోహన్, రవి, సతీష్, మనోహర్‌తో పాటు వీర మహిళలు హసీనా బేగం, సుమలత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వైయస్ఆర్ ఆశయాలే వైఎస్సార్‌సీపీకి మార్గదర్శకం

కాటసాని రామభూపాల్ రెడ్డి

మహానేత వైయస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఓర్వకల్లులో ఘన నివాళులు





ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)
ఓర్వకల్లు టౌన్‌లో దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.
మహానేత వైయస్ఆర్ కేవలం ఒక ముఖ్యమంత్రి మాత్రమే కాదని, పేదల గుండెల్లో నిలిచిపోయిన ప్రజా నాయకుడని అన్నారు. రైతు సంక్షేమం, పేదల అభ్యున్నతి, మహిళల సాధికారత, విద్యార్థుల భవిష్యత్తు, బలహీన వర్గాల సంక్షేమాన్ని తన పాలనకు కేంద్రబిందువుగా చేసుకున్న గొప్ప ప్రజానాయకుడు వైయస్ఆర్ అని కొనియాడారు.రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, జలయజ్ఞం వంటి చారిత్రాత్మక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి కోట్లాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత మహానేత వైయస్ఆర్ గారిదేనని పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నాయని అన్నారు.రైతులకు సాగునీరు అందించాలనే వైయస్ఆర్ సంకల్పానికి జలయజ్ఞం ప్రతీకగా నిలిచిందని, కరువు ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలనే ఆయన కలను నెరవేర్చేందుకు సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని కాటసాని గుర్తుచేశారు.
వైయస్ఆర్ చూపించిన ప్రజా సంక్షేమ మార్గం, పేదల పట్ల ఆయనకున్న నిబద్ధత, రైతుల పట్ల ఆయనకున్న ప్రేమ నేటి తరానికి కూడా ఆదర్శమని అన్నారు. మహానేత ఆశయాలను కాపాడటం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటం వైఎస్సార్‌సీపీ ప్రతి కార్యకర్త బాధ్యత అని స్పష్టం చేశారు.
ప్రజల హక్కులు, రైతుల ప్రయోజనాలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్‌సీపీ ఎప్పటికీ రాజీపడదని కాటసాని రామభూపాల్ రెడ్డి గారు స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని అన్నారు.మహానేత వైయస్ఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా.. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ సిద్ధాంతాలు, ఆయన చూపిన ప్రజా పాలనా మార్గం, ఆయన అందించిన స్ఫూర్తి ఎప్పటికీ ప్రజల హృదయాల్లో జీవిస్తూనే ఉంటాయని కాటసాని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల నాయకులు వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించారు

మహానేత వైయస్ఆర్‌ది సుపరిపాలనకు చిరునామా

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన వైయస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 2)
దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కర్నూలు జిల్లా కేంద్రంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైయస్ఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్‌రెడ్డి అందించిన సుపరిపాలన, ప్రజా సంక్షేమ పాలన రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఆయన ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడంతో పాటు సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు.
జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి రైతుల పొలాలకు నీరు అందించేందుకు కృషి చేసిన మహానేతగా వైయస్ఆర్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ, అత్యవసర వైద్య సేవల కోసం 108, విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్, పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు.
ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసిన వైయస్ఆర్ పాలన ప్రజా పరిపాలనకు ఆదర్శంగా నిలిచిందని నాయకులు పేర్కొన్నారు. మహానేత భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన అందించిన సేవలు, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల పట్ల ఆయన చూపిన అభిమానం ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక, బి.వై. రామయ్య, మణి గాంధీ, రామచంద్రారెడ్డి, సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకురాళ్లు, కార్యకర్తలు, వైయస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై మహానేత వైయస్ రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళులు అర్పించారు.

పదవీ విరమణ చేసిన కమిషనర్‌కు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సన్మానం



గుత్తి సెప్టెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్):
ప్రభుత్వ ఉద్యోగ విరమణ పొందిన గుత్తి మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియాను గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మర్యాదపూర్వకంగా కలిశారు. సుదీర్ఘకాలం ప్రభుత్వ సర్వీసులో సమర్థవంతంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన జబ్బార్ మియాకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జబ్బార్ మియాకు ఎమ్మెల్యే శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగిగా వివిధ హోదాల్లో పనిచేసిన జబ్బార్ మియా ప్రజలకు అందించిన సేవలను ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.గుత్తి పట్టణ అభివృద్ధితో పాటు ప్రజలకు స్థానిక సంస్థల ద్వారా మెరుగైన సేవలు అందించడంలో జబ్బార్ మియా చేసిన కృషిని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కొనియాడారు. మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన తదితర అంశాల్లో ఆయన చూపిన చొరవ అభినందనీయమన్నారు. ప్రజా సేవలో భాగంగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన ఆయన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ఉద్యోగ విరమణ అనంతరం జబ్బార్ మియా కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రతాప్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు, రమేష్,రాజా, తిమ్మప్ప,గుత్తి పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని జబ్బార్ మియాకు శుభాకాంక్షలు తెలిపారు.

రైతుల భూములకు చట్టబద్ధమైన హక్కు, భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

"మీ భూమి మీ హక్కు" కార్యక్రమంలో నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 2)
రైతుల భూములకు చట్టబద్ధమైన హక్కు, భద్రత కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తెలిపారు. "మీ భూమి మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా కోడుమూరు మండలం ఎర్రదొడ్డి గ్రామంలో ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొని రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. రైతుల భూములకు పూర్తి భద్రత, హక్కులు కల్పించడంతో పాటు భూ సమస్యలను సత్వరం పరిష్కరించడమే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు.
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రంతో పట్టాదారు పాసుపుస్తకాలను ముద్రించి రైతులను మోసం చేశారని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేస్తున్నామని తెలిపారు.
రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

వీరపోగు వెంకటయ్యకు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి.



రైల్వే కోడూరు సెప్టెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్. ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న వీరపోగు వెంకటయ్యకు హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి లభించినది, ఆయన 2009 బ్యాచ్‌కు చెందిన వ్యక్తి కానిస్టేబుల్‌గా ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు,వీరపోగు వెంకటయ్య హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు బంధువులు సంతోషం వ్యక్తం చేసి ఆయనకు అభినందనలు, తెలియజేశారు,తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం ఆయనకు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి కల్పించారు. పోలీస్ శాఖలో విధి నిర్వహణలో చూపిన ఉత్తమ సేవలను పరిగణనలోకి తీసుకోవడంతో పదోన్నతి లబించినది, ఆయనకు హెచ్ సి గా పదోన్నతి దక్కడం పట్ల సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్,సహచర పోలీసు సిబ్బంది హర్షం వ్యక్తం చేసి అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా వెంకటయ్యకు పోలీస్ అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. పదోన్నతితో మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

కర్నూలు చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం!

రూ.330 కోట్లతో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్.. రోజుకు 200 మెట్రిక్ టన్నుల వ్యర్థాలకు శాస్త్రీయ ప్రాసెసింగ్







కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 2)

కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు ఘన వ్యర్థాల నిర్వహణకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చేపడుతున్న ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. నగర శివార్లలోని గార్గేయపురం డంప్‌యార్డును నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి పట్టాభిరామ్ పరిశీలించారు. అక్కడ నిర్మిస్తున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ పనుల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ.. గార్గేయపురం, జొహరాపురం డంప్‌యార్డుల్లో సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సుమారు 10 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వ్యర్థాలను బయోమైనింగ్ ద్వారా రెమిడియేషన్ చేస్తున్నట్లు తెలిపారు. పాత వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించడంతో పాటు భవిష్యత్తులో చెత్త డంపింగ్ సమస్య పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.

చెత్త డంపింగ్‌కు శాశ్వత ముగింపు పలికి, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో గార్గేయపురం డంప్‌యార్డులో 15 ఎకరాల విస్తీర్ణంలో రూ.330 కోట్ల వ్యయంతో పీపీపీ విధానంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నాయని, నిర్దేశిత గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేసేలా అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

అదేవిధంగా ఆధునిక వ్యర్థాల నిర్వహణలో భాగంగా 9.5 ఎకరాల్లో రూ.8 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రతిరోజూ 200 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెస్ చేసి పునర్వినియోగానికి అనువుగా మార్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

కర్నూలు నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు చేపడుతున్న ఈ ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని పట్టాభిరామ్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. డంప్‌యార్డుల్లో పేరుకుపోయిన లెగసీ వ్యర్థాల రెమిడియేషన్‌తో పాటు ఆధునిక వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే కర్నూలు నగరానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రమైన, పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య సాంకేతిక ఇంజనీరింగ్ ఈఈ గుర్రప్ప యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ కర్నూలు దిశగా మరో ముందడుగు

91 ఎలక్ట్రిక్ ఆటోలకు తొలి విడతగా 30 ప్రారంభం.. ఇంటింటి చెత్త సేకరణకు మరింత బలోపేతం





కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 2)

కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ. భరత్, రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, జిల్లా కలెక్టర్, నగరపాలక ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి తెలిపారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ, తడిపొడి చెత్తను మూలంలోనే వేరు చేయడం, పర్యావరణహిత వాహనాల వినియోగం ద్వారా స్వచ్ఛ కర్నూలు లక్ష్యాన్ని సాధిస్తామని పేర్కొన్నారు.

కొండారెడ్డి బురుజు వద్ద కర్నూలు నగరపాలక సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 30 ఎలక్ట్రిక్ ఆటోలను మంత్రి టీ.జీ. భరత్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి టీ.జీ. భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చెత్తపై పన్ను విధించడంతో పాటు చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకెళ్లి చెత్తపై పన్నును రద్దు చేసినట్లు తెలిపారు.ఇంధనంతో నడిచే వాహనాలకు ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్ ఆటోల ద్వారా పర్యావరణహితంగా చెత్త సేకరణకు శ్రీకారం చుట్టామని చెప్పారు. కర్నూలు నగరపాలక సంస్థకు మొత్తం 91 ఎలక్ట్రిక్ ఆటోలు మంజూరయ్యాయని, తొలి విడతగా 30 ఆటోలు అందుబాటులోకి వచ్చాయని, త్వరలో మిగిలిన వాహనాలను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.

నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని మంత్రి అన్నారు. కమిషనర్ చల్లా ఓబులేసు నేతృత్వంలోని నగరపాలక యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తోందని అభినందించారు. గత ప్రభుత్వం వదిలివెళ్లిన ఘన వ్యర్థాలను బయోమైనింగ్ ప్రక్రియ ద్వారా శాస్త్రీయ పద్ధతిలో తొలగిస్తున్నామని తెలిపారు.

కొండారెడ్డి బురుజు నుంచి వై.జంక్షన్ వరకు బీటీ రహదారి నిర్మాణం చేపట్టడంతో పాటు నగరంలో సుమారు రూ.140 కోట్లతో రహదారులు, డ్రైనేజీ కాలువలు, పార్కుల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు.

రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ మంత్రి టీ.జీ. భరత్ చొరవతో కర్నూలు నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో గణనీయమైన పురోగతి సాధిస్తున్నామని తెలిపారు. నగరంలోని చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా పలు కీలక ప్రాజెక్టులను చేపడుతున్నామని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా ఆరు వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణం జరుగుతుండగా, కర్నూలులో వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు మంత్రి టీ.జీ. భరత్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. కర్నూలులో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌తో పాటు వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వం వదిలివెళ్లిన సుమారు 5 లక్షల టన్నుల ఘన వ్యర్థాలను బయోమైనింగ్ ద్వారా రీమిడియేషన్ చేస్తున్నామని పట్టాభిరామ్ తెలిపారు. స్వచ్ఛ కర్నూలు లక్ష్యాన్ని సాధించేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ తరపున నగరపాలక సంస్థకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సమగ్ర చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు తడిపొడి చెత్తను మూలంలోనే వేరు చేసే విధానంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

ఎలక్ట్రిక్ ఆటోలు అందుబాటులోకి రావడంతో చెత్త సేకరణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, పారిశుద్ధ్య కార్మికులకు కూడా ఇవి ఉపయోగకరంగా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. నగర ప్రజలు తమ బాధ్యతగా చెత్తను తడి, పొడిగా వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ కర్నూలు లక్ష్యాన్ని సాధించగలమని తెలిపారు.

కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.పర్వీన్ బాణు, ఎస్ఈ రమణమూర్తి, ఎంహెచ్ఓ డాక్టర్ ఎం.రఘు, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి సంరక్షణకు ప్రాధాన్యత

నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ప్రాంతాల వినియోగం.. చిన్న విగ్రహాల ఏర్పాటుకు కలెక్టర్ విజ్ఞప్తి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 2)

రానున్న వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచించారు. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైన నేపథ్యంలో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆమె కోరారు.కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో గణేష్ చతుర్థి ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులతో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా తాగునీటి అవసరాలకు నీటిని కేటాయించాల్సి ఉన్నందున, వినాయక నిమజ్జన కార్యక్రమాల కోసం తాగునీటి అవసరాలకు కేటాయించిన నీటిని విడుదల చేయడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి వనరులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.నిమజ్జన కార్యక్రమాల కోసం నన్నూరు టోల్‌గేట్ సమీపంలోని హెచ్ఎన్ఎన్ఎస్ కాలువ, తడకనపల్లి, ఉలిందకొండ హెచ్ఎన్ఎన్ఎస్ కాలువలు, గార్గేయపురం చెరువును ప్రత్యామ్నాయ ప్రాంతాలుగా పరిశీలించాలని కమిటీ సభ్యులకు సూచించారు.పెద్ద పరిమాణంలో విగ్రహాలను ఏర్పాటు చేసి నిమజ్జనం చేయడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున, సాధ్యమైనంత వరకు చిన్న పరిమాణంలోని వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. చిన్న విగ్రహాల వల్ల నిమజ్జన ప్రక్రియ సులభతరం కావడంతో పాటు నీటి వినియోగం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా అన్ని శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన బారికేడ్లు, లైటింగ్, పారిశుద్ధ్య సదుపాయాలు, అత్యవసర సేవలు, పోలీసు బందోబస్తు వంటి ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.

ప్రకృతి విపత్తులు, నీటి కొరత వంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా బాధ్యతాయుతంగా సహకరించాలని కలెక్టర్ కోరారు.

సమావేశంలో అడిషనల్ ఎస్పీ హుసేన్ పీరా, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, నగర మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారి మనోహర్, గణేష్ చతుర్థి ఉత్సవ కమిటీ సభ్యులు, ఇరిగేషన్, మున్సిపల్, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాలకు నీరందించడమే చంద్రబాబు లక్ష్యం

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కే. పట్టాభిరామ్



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 2)

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కే. పట్టాభిరామ్ అన్నారు. కర్నూలులోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో జలవనరుల అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని పట్టాభిరామ్ తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీరందించేందుకు ఆయన నిజమైన భగీరథ ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నాలుగు జిల్లాల ప్రజల చిరకాల స్వప్నాన్ని ప్రభుత్వం సాకారం చేసిందని అన్నారు. పోలవరం జలాలను ఉత్తరాంధ్ర ప్రాంతానికి అందించడంతో పాటు నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నీరందించాలన్నది ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు.

రూ.35,314 కోట్ల అంచనా వ్యయంతో 36 సాగునీటి ప్రాజెక్టులను ఐదేళ్లలో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని పట్టాభిరామ్ తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు తాగునీటి సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకుని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని సూచించారు.ఈ సమావేశంలో టీడీపీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పి. నాగరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గోశాలలో పీఎండీఎస్ విధానంలో పచ్చిమేత సాగు

గోవులకు నాణ్యమైన మేత అందించడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ డా. ఏ సిరి



కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 2)

కర్నూలు నగరంలోని గోశాలలోని ఆవులకు నాణ్యమైన పచ్చిమేత అందించేందుకు పీఎండీఎస్ (ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్) విధానంలో పచ్చిమేత సాగు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. నగరంలోని గోశాలను సందర్శించిన కలెక్టర్.. ఆవులకు అందించేందుకు పీఎండీఎస్ విధానంలో సాగు చేసిన పంటను పరిశీలించారు. గోశాల నిర్వాహకుల సహకారంతో ప్రాంగణంలోని నాలుగు ఎకరాల్లో వ్యవసాయ శాఖ అధికారులు 15 రకాల విత్తనాలను నాటి పచ్చిమేత సాగు చేపట్టినట్లు తెలిపారు.ప్రస్తుతం గోశాలలో సుమారు 1,100 ఆవులు ఉన్నాయని, వాటికి అవసరమైన పచ్చిమేతను అందించేందుకు పీఎండీఎస్ విధానాన్ని వినియోగిస్తున్నామని నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు. పచ్చిమేత సాగు పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్ నిర్వాహకులతో మాట్లాడి పంట దిగుబడి, మేత వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పీఎండీఎస్ సాగు విధానాన్ని ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో జిల్లాలో 1,56,224 ఎకరాల్లో పీఎండీఎస్ సాగు చేపట్టినట్లు పేర్కొన్నారు.పీఎండీఎస్ విధానంలో సాగు చేసిన నవధాన్యాల నుంచి లభించే మేతను గోశాలలోని ఆవులకు వినియోగించడం వల్ల వాటి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పీఎండీఎస్ నవధాన్యాల సాగుతో రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని, నీటి లభ్యత తక్కువగా ఉన్న పరిస్థితుల్లో ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.కార్యక్రమంలో నాచురల్ ఫార్మింగ్ అధికారి మాధురి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణారెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి డా. రాజశేఖర్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

ప్రజల గుండెల్లో నిలిచిన మహా నాయకుడు - రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జుటూరు మారయ్య





చిప్పగిరి, సెప్టెంబర్, 2, (రిపబ్లిక్ న్యూస్)

చిప్పగిరి మండల కేంద్రం లో మండల కన్వీనర్ మల్లికార్జున ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బుధవారం అంబేద్కర్ సర్కిల్ నందు గణ నివాళి అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమం లో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జూటూరు మారయ్య పాల్గొన్నారు,మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అని ,జన హృదయ నేతకు నివాళి:"పేదల పెన్నిధి, జన హృదయ నేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలగుండెల్లో నిలిచిన నాయకుడు అని,భౌతికంగా మీరు మా మధ్య లేకపోయినా.. కోట్లాది మంది ప్రజల గుండెల్లో, మీరు అందించిన సంక్షేమ పథకాల రూపంలో ఎప్పటికీ జీవించే ఉంటారు అని , రైతు బాంధవుడికి జోహార్లు,ఉచిత విద్యుత్, ఉచిత వైద్యం ,ఫీజు రీయింబర్స్‌మెంట్ ,వంటి పథకాలతో పేదల బతుకుల్లో వెలుగులు నింపిన అపర భగీరథుడు,మాట తప్పని మహానాయకుడు:"మాట తప్పను.. మడమ తిప్పను నైజంతో తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన రియల్ లీడర్ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి అని ,వర్ధంతి సందర్భంగా ఆ మహానీయుడికి విన్రమ పూర్వక నివాళు అని, తెలిపారు, కార్యక్రమంలోచిప్పగిరి మండల ఎంపీపీ జూటూరు హేమలత కో కన్వీనర్ శేఖర్ ,పంచాయతీరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులేష్ ,మజీ ఎంపీటీసీ మల్లికార్జున, కుందానగుర్తి నాగప్ప, లోకనాథ్ ,హనుమంత్, నాగేంద్ర, ఈరప్ప ,సుంకన్న, సూరి, దేవేంద్ర ,ఓబుళపతి, మణికంఠ, నల్లన్న, పండు, నాగరాజు, మలేష్, నాగార్జున, కృష్ణ, శేఖన్న, నెట్టికంటి, ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపురం కొట్టాల గ్రామంలో జూదం పై పోలీసుల దాడి -ఏడుగురు అరెస్ట్





చిప్పగిరి, సెప్టెంబర్, 2, (రిపబ్లిక్ న్యూస్) మండలంలోని ఖాజీపురం కొట్టాల గ్రామ శివారులో బుధవారం మధ్యాహ్నం జూదం నిర్వహిస్తున్న వారిపై చిప్పగిరి పోలీసులు దాడి చేశారు. చిప్పగిరి ఎస్ఐ సీ. వెంకట నరసింహులు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ దాడిలో ఆరుగురు పురుషులు, ఒక మహిళను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూ.32,250 నగదు పేకాట ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జూదానికి వచ్చిన వారి నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, ఒక స్కూటీ, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సి.వెంకట నరసింహులుతెలిపారు.

జూదం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయండి

ఎంపీపీ జూటూరు హేమలత





చిప్పగిరి ,సెప్టెంబర్, 2, (రిపబ్లిక్ న్యూస్) ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా కృషి చేయాలని బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ జూటూరు హేమలత అధ్యక్షతన, ఎంపీడీవో అల్లాబకాస్ ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశంలో ఆయా శాఖలకు సంబంధించి అభివృద్ధి సంక్షేమ తో పాటు గ్రామంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు, అనంతరం ఎంపీపీ హేమలత మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి బాటలో పయనించాలంటే అధికారులు ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా సమన్వయంతో ముందుకెళితే అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. అధికారులందరూ కూడా ఈ ఐదు సంవత్సరాలు కాలంలో మాకు బాగా సహకరించారని ప్రతి ఒక్క అధికారికి కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఎంపీడీవో అల్లా బకాష్ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి ఇబ్బంది అంతా కూడా ఎంపీపీ జూటూరు హేమలత ను ఎంపీటీసీల సభ్యులను పూలమాల, సెలవాచేసి ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో మాట్లాడుతూ మండల కార్యాలయంలో ఏ సమస్య వచ్చిన సావధానంగా పరిష్కరించి అధికారులు అందరికీ కూడా అందుబాటులో ఉండి అభివృద్ధి పనులు జరగాలని కోరుకున్న వ్యక్తి ఎంపీపీ అని వారికి మా మండల కార్యాలయం నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎంపీటీసీలు సరోజమ్మ, సుమలత, భీమిలింగ, సుంకన్న, భీమిలింగప్ప డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పరిపాలన అధికారి శ్రీనివాసులు,ఎంఈఓ సావిత్రమ్మ, డిప్యూటీ తాసిల్దార్ మహేష్, పి ఆర్ ఏ ఈ సోమప్ప, సిహెచ్ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ 2 ఫరూక్ సూపర్వైజర్ ఈరమ్మ, ట్రాన్స్కో ఏఈ జమ్మన్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటరమణి, వెటర్నరీ డాక్టర్ కృష్ణ నాయక్, హౌసింగ్ అధికారి కృష్ణ కుమార్, సీసీలు లక్ష్మన్న, శ్రీనివాసులు టెక్నికల్ అసిస్టెంట్ మారుతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

వేడుకలు నిర్వహించిన అడ్వకేట్ ప్రవీణ్ కుమార్,

చిప్పగిరి జనసేన నాయకుడు కే .చిరంజీవి





చిప్పగిరి, సెప్టెంబర్, 2,(రిపబ్లిక్ న్యూస్) ఆలూరు నందు బుధవారం డిప్యూటీ సీఎం 55వ జన్మదిన వేడుకలు అడ్వకేట్ ప్రవీణ్ కుమార్, చిప్పగిరి జనసేన నాయకుడు కే.చిరంజీవి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ముందుగా ఎస్ ఎల్ ఎన్ ఎస్ సినిమా హాల్ నందు పంజా సినిమా ప్రీ రిలీజ్ నిర్వహించి కేక్ కటింగ్ చేసి పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పేషెంట్లకు బ్రెడ్లు ,పండ్లు, పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో బోయ నాగవేణి, పెద్ద హోతూర్ రాజు, ములగవెల్లి చంద్రమౌళి, రంగస్వామి, లక్ష్మీకాంత్, శివకుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ పనులు ప్రారంభించండి

:-తెలుగుదేశం పార్టీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున



దేవనకొండ సెప్టెంబర్ 2(ప్రజా రిపబ్లిక్ న్యూస్):-
దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామంలో నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్ పనులు త్వరగా ప్రారంభించి రైతులకు విద్యుత్ సేవలు అందించాలని తెలుగుదేశం పార్టీ నేత కప్పట్రాళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో రైతులు ఆదోని లో విద్యుత్ శాఖ డి ఈ ఎం పురుషోత్తం గారి కి విన్నవించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఉన్న విద్యుత్ సమస్యను గుర్తించి నూతన సబ్ స్టేషన్ మంజూరు చేసినటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ గారికి, ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి గారికి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ గార్లకు గ్రామ రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో గ్రామ రైతులు ఎర్రకొలుట్ల, చాకలి లక్ష్మన్న,చింతమాను సుధాకర్, చింపిరన్న, లింగన్న, బడే సాబ్, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు


రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేత



బండి ఆత్మకూరు ,సెప్టెంబర్ 2 ,(రిపబ్లిక్ న్యూస్):- రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం రెవెన్యూ అధికారులు మండలంలోని రామాపురం గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహసిల్దార్ పద్మావతమ్మ రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. రామాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో సుమారు 895 పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరైనట్లు తహసిల్దార్ తెలిపారు. వాటన్నింటినీ రైతులకు అందజేసినట్లు ఆమె వివరించారు. రీసర్వేలో ఏదైనా భూ రికార్డుల్లో తప్పుగా నమోదు అయితే వాటి పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ సూచించారు. వాటిని పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, వీఆర్వో మౌలాలి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బ లక్ష్మయ్య, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి


ఎంపీడీవో ఎం.ఎన్.వి.ప్రసాద్



మడకశిర సంక్షేమం, సెప్టెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):
గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలని ఎంపీడీవో ఎం.ఎన్.వి.ప్రసాద్ అన్నారు. మడకశిర మండలం కల్లుమేడపల్లి పంచాయతీలో మంగళవారం ఆయన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటి పరిసరాలు, వీధులు, మురుగు కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు




మడకశిర సంక్షేమం, సెప్టెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):
ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అన్నారు. మడకశిర మండలం కల్లుమేడపల్లి పంచాయతీలో మంగళవారం ఆయన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఇంటి పరిసరాలు, వీధులు, మురుగు కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడా చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల గోడు పట్టదా.

విధుల వేళకు వ్యవసాయ అధికారి రాక కార్యాలయం చుట్టూ రైతుల ప్రదక్షిణలు

సమావేశం పేరుతో బయటకు.సమయంపై సిబ్బందికే స్పష్టత లేకపోవడంపై విమర్శలు





ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం రైతుల సమస్యలు పరిష్కరించాల్సిన మండల వ్యవసాయ కార్యాలయంలోనే రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓర్వకల్లు మండల వ్యవసాయ అధికారి మధుమతి నిర్దిష్ట సమయానికి కార్యాలయానికి హాజరు కావడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ సమస్యలపై అధికారిని కలిసేందుకు కార్యాలయానికి వచ్చినా అధికారి అందుబాటులో లేక గంటల తరబడి నిరీక్షించి చివరకు నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గంటల తరబడి నిరీక్షణ,
విత్తనాలు, ఎరువులు, పంటల సాగు, ప్రభుత్వ రాయితీలు, వ్యవసాయ పథకాలు తదితర అంశాలపై సమాచారం, సమస్యల పరిష్కారం కోసం మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు వ్యవసాయ కార్యాలయానికి వస్తుంటారు. అయితే అధికారి సమయానికి కార్యాలయంలో లేకపోవడంతో తమ పనులు వాయిదా వేసుకుని గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. ఎన్నిసార్లు కార్యాలయానికి వచ్చినా ఇదే పరిస్థితి ఎదురవుతోందని వాపోతున్నారు.

'సొసైటీలో సమావేశం'.. : సిబ్బంది సమాధానం
వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంపై సిబ్బందిని వివరణ కోరగా. ఓర్వకల్లు సొసైటీ కార్యాలయంలో సమావేశం ఉందని, అందుకే అధికారి అక్కడికి వెళ్లారని తెలిపారు. అయితే సమావేశం ఎన్ని గంటలకు ప్రారంభమైందని ప్రశ్నించగా తమకు తెలియదని సిబ్బంది సమాధానం ఇవ్వడం గమనార్హం.
ఒంటి గంటకు సమావేశం.. రెండు గంటలకు ముగింపు
ఈ విషయంపై సొసైటీ ఇన్‌చార్జి సీఈవో మధును సంప్రదించగా.. ఎంపీడీవో మేడం ఒంటి గంటకు వచ్చారని, అదే సమయంలో సమావేశం ప్రారంభమై రెండు గంటలకు ముగిసిందని తెలిపారు. దీంతో సమావేశం పేరుతో అధికారి కార్యాలయానికి దూరంగా ఉన్న సమయంపై రైతుల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

సమయం.ఖర్చు.. రెండూ వృథానే,
వ్యవసాయకార్యాలయానికి పనిమీద వచ్చే రైతులు గ్రామాల నుంచి రాకపోకలకు డబ్బులు ఖర్చు చేయడంతో పాటు వ్యవసాయ పనులను సైతం వదిలి రావాల్సి వస్తోందని చెబుతున్నారు. కార్యాలయానికి వచ్చిన తర్వాత అధికారి అందుబాటులో లేకపోవడంతో తిరిగి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నచిన్న సమస్యల పరిష్కారం కోసం కూడా పలుమార్లు కార్యాలయానికి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.


ఉన్నతాధికారులు స్పందించాలి
రైతులకు అందుబాటులో ఉండాల్సిన అధికారి విధుల వేళల్లో కార్యాలయంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. కార్యాలయ హాజరు, విధుల నిర్వహణపై ఉన్నతాధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను తేల్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా నిర్దిష్ట పని వేళల్లో అధికారి తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చికెన్ వ్యర్థాల టెండర్ రద్దు సరికాదు

రాజకీయ కారణాలతోనే రద్దు చేశారనే అనుమానాలు..

టెండర్ ప్రక్రియను వెంటనే కొనసాగించాలి: కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, టీడీపీ సీనియర్ నేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి

కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 2)
కర్నూలు నగరంలోని 52 వార్డుల్లో చికెన్, మటన్ దుకాణాల నుంచి మాంసపు వ్యర్థాలను తరలించే టెండర్‌ను అకస్మాత్తుగా రద్దు చేయడం సరికాదని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. కోడుమూరులో డి.విష్ణువర్ధన్‌రెడ్డి నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కర్నూలు నగర పరిధిలోని 52 వార్డుల్లో చికెన్, మటన్ దుకాణాల నుంచి మాంసపు వ్యర్థాలను తరలించేందుకు టెండర్ ప్రక్రియను నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించి, అనంతరం అకస్మాత్తుగా రద్దు చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.టెండర్‌ను రద్దు చేయడానికి గల



కారణాలను అధికారులు స్పష్టంగా వెల్లడించాలని ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి డిమాండ్ చేశారు. ఇలాంటి నిర్ణయాలు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువస్తాయని అన్నారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఇటువంటి చర్యలు తీసుకోవడం సరికాదని పేర్కొన్నారు.
టెండర్ రద్దు వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయంటూ ప్రముఖ వార్తాపత్రికల్లో కథనాలు వచ్చాయని డి.విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. అయితే ఈ వ్యవహారంతో కోడుమూరు నియోజకవర్గానికి చెందిన ఏ రాజకీయ నాయకుడికీ సంబంధం లేదని స్పష్టం చేశారు.
నగరంలో మాంసపు వ్యర్థాల సక్రమ నిర్వహణ ప్రజారోగ్యం, పారిశుద్ధ్యానికి సంబంధించిన ముఖ్యమైన అంశమని పేర్కొన్న ఆయన.. ప్రభుత్వం ఈ విషయంలో జాప్యం చేయకుండా టెండర్ ప్రక్రియను పారదర్శకంగా కొనసాగించాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ వ్యవహారంపై వెంటనే స్పందించి, రద్దు చేసిన టెండర్ ప్రక్రియను తిరిగి కొనసాగించేలా అధికారులను ఆదేశించాలని డి.విష్ణువర్ధన్‌రెడ్డి కోరారు.

రక్తదానంపై అవగాహన కల్పించాలి

రెడ్ ప్లస్ 11వ వార్షికోత్సవంలో వ్యవస్థాపకుడు షేక్ షేక్షావలి



గుత్తి సెప్టెంబర్ 2(రిపబ్లిక్ న్యూస్): రక్తదానం ప్రాణదానంతో సమానమని, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని రెడ్ ప్లస్ సంస్థ వ్యవస్థాపకుడు సయ్యద్ షేక్ షేక్షావలి పిలుపునిచ్చారు. గుత్తి పట్టణంలోని మహర్షి దయానంద గురుకుల పాఠశాలలో రెడ్ ప్లస్ సంస్థ 11వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రక్తదానంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా షేక్ షేక్షావలి మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా గుత్తి పట్టణంలో రెడ్ ప్లస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదాన సేవలతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలను కూడా చేపడుతున్నామన్నారు. రక్తం అందక ఇబ్బందులు పడుతున్న వారికి సకాలంలో రక్తాన్ని అందించేందుకు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.విద్యార్థులు 18 సంవత్సరాలు నిండిన తర్వాత ఓటు హక్కుతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ పొందే అవకాశం ఉంటుందని, అదే విధంగా 18 నుంచి 60 సంవత్సరాల మధ్య ఆరోగ్యంగా ఉన్న వారు స్వచ్ఛందంగా రక్తదానం చేయవచ్చని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగిన అనంతరం సమాజానికి తమ వంతు సేవ చేయాలనే ఆలోచనను అలవర్చుకోవాలని సూచించారు. పది మందికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పాఠశాల యజమాని వేదమూర్తి మాట్లాడుతూ.. తమ పాఠశాలలో చదువుకున్న సయ్యద్ షేక్షావలి గుత్తి పట్టణంలో రెడ్ ప్లస్ సంస్థను స్థాపించి 11 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమకు, పాఠశాలకు ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థి స్థాయిలో ఉన్నప్పుడే సేవా భావాన్ని అలవర్చుకుని, ప్రస్తుతం ఎంతోమందికి సేవలందించే స్థాయికి ఎదగడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ మహమ్మద్ రఫీక్, రెడ్ ప్లస్ సంస్థ కార్యదర్శి షేక్ మాఫిర్, సభ్యులు భరత్, సాయి, యశ్వంత్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

కార్యకర్తకు అండగా... రూ.50 వేల ఆర్థికసాయం

విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే



మడకశిర సంక్షేమం, సెప్టెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):
మానవత్వంతో ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తకు అండగా నిలిచారు మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీసత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎం.ఎస్.రాజు. మడకశిర పట్టణంలోని 7వ వార్డు బూత్ కో-కన్వీనర్ ఎం.ఎన్. శ్రీకాంత్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి రూ.50 వేల ఆర్థికసాయం అందించారు.
శ్రీకాంత్ ప్యాంక్రియాస్ ఇన్ఫెక్షన్ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని ఫోన్ ద్వారా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలిసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. శ్రీకాంత్‌కు ఆర్థికసాయం అందించాలని పార్టీ కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు.శ్రీకాంత్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను పార్టీ కార్యాలయానికి పిలిపించి పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో రూ.50 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో కార్యకర్తకు అండగా నిలిచిన ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాఠశాలల మౌలిక వసతుల పనుల నమోదులో

అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాఠశాలలను సందర్శించి హెచ్ఎంలతో సమన్వయం చేసుకోవాలి

పూర్తయిన పనుల వివరాలను ఫోటోలతో సహా తక్షణమే పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి క్లోజ్ చేయాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, సెప్టెంబరు 02 (రిపబ్లిక్ న్యూస్)
ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయడంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రస్థాయి ర్యాంకుల్లో జిల్లా పనితీరు మెరుగుపడేలా అధికారులు సమన్వయంతో పనిచేసి, పెండింగ్‌లో ఉన్న డేటా ఎంట్రీ, స్టేటస్ అప్‌డేట్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి 'మన బడి – మన భవిష్యత్తు' కార్యక్రమం కింద పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల పురోగతిపై విద్యాశాఖ, సమగ్ర శిక్ష, వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ఎంఈఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సైట్ ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో పాఠశాలల మౌలిక వసతుల కాంపోనెంట్లకు సంబంధించిన డేటా ఎంట్రీలో జిల్లా పనితీరు ఆశించిన స్థాయిలో లేదన్నారు. పాఠశాలల్లో పనులు పూర్తయినప్పటికీ వాటి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పూర్తయిన ప్రతి పనికి సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం ఫోటోలతో సహా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాఠశాలల్లో ఇప్పటికే పూర్తయిన పనులను సంబంధిత ప్రధానోపాధ్యాయులు తమకు కేటాయించిన 'మన బడి – మన భవిష్యత్తు' లాగిన్ ద్వారా పరిశీలించి, పనులు పూర్తయినట్లు క్లోజ్ ఆప్షన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. పని పూర్తయినట్లు ధ్రువీకరించేందుకు నిబంధనల మేరకు మూడు వైపుల నుంచి స్పష్టమైన ఫోటోలను అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తయిన పనులను గుర్తించి, వాటి వివరాలు సరైన విధంగా పోర్టల్‌లో నమోదయ్యేలా చూడటంలో క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ సిబ్బంది కీలక బాధ్యత వహించాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తమ పరిధిలోని ప్రతి పాఠశాలను వ్యక్తిగతంగా సందర్శించి, ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో పూర్తయిన అన్ని కాంపోనెంట్లకు సంబంధించిన పనుల వివరాలను సమగ్రంగా అప్‌డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టాయిలెట్ల నిర్మాణం, మరమ్మతులు, మేజర్, మైనర్ రిపేర్లు, విద్యుదీకరణ పనులు, తాగునీటి సదుపాయాలు, ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటు, ఫర్నిచర్, డ్యూయల్ డెస్క్‌ల ఏర్పాటు, గ్రీన్ చాక్ బోర్డుల ఏర్పాటు, పాఠశాలల పెయింటింగ్ పనులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులు పూర్తయి ఉంటే వాటి ప్రస్తుత స్థితిని పరిశీలించి, అవసరమైన ఫోటోలను అప్‌లోడ్ చేసి, సంబంధిత లాగిన్‌లలో స్టేటస్ అప్‌డేట్ చేసి క్లోజ్ చేయాలని ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి ఎస్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్.ఎం.బి, సమగ్ర శిక్ష (ఎస్ ఎస్ ఏ), గిరిజన సంక్షేమ శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పనులు పూర్తయినప్పటికీ పోర్టల్‌లో వివరాలు ఎందుకు నమోదు కాలేదో సంబంధిత అధికారులు పరిశీలించి, పెండింగ్ కారణాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. డీఈవో, ఎంఈఓలు ఇంజనీరింగ్ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, మండలాల వారీగా పురోగతిని పర్యవేక్షించాలని సూచించారు. అలాగే, సంబంధించిన ఏఈ లాగిన్‌లో కూడా అవసరమైన ప్రక్రియను వూర్తి చేసి, డేటా ఎంట్రీలో ఎటువంటి పెండింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

హత్య కేసులో ముద్దాయిల అరెస్టు



నంద్యాల/ఆళ్లగడ్డ క్రైం, సెప్టెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్):
హత్య కేసులో దర్యాప్తులో భాగంగా విచారణ చేపట్టిన ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ వారు విచారణ లో భాగంగా మృతుడు అంబడి చిన్న ఆంజనేయులు చనిపోయిన నేర స్థలంలో సేకరించిన కొన్ని వస్తువులలో ఒకటి అయిన మద్యం హాఫ్ బాటిల్ మూత కూడా ఒకటి, ఆ మూత పై వున్న లేబల్ పై వున్న క్యూఆర్ కోడ్ ఆధారం చేసుకొని ఆ బాటిల్ ఏ వైన్ షాప్ లో కొన్నారు ఏ టైమ్ లో కొన్నారు. ఏ ఏ బాటిల్ కొన్నారు అని సీసీ కెమెరాల ఆధారంగా ఆ యొక్క వ్యక్తుల సీసీటీవీ ఫుటేజీ ని కలెక్ట్ చేసుకొని వారు తిరిగిన దారులలో గల సీసీ కెమెరాలను పరిశీలిశీచి వారిని గుర్తించడం అయినది. గాగుర్తించిన వెంటనే ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ వారు వారిని అదుపులోనికి తీసుకొని విచారించగా అందరికీ ఆశ్చర్యపరిచే విధంగా క్రిశీది విషయాలు వెలుగులోనికి వచ్చాయి. మృతుడు చిన్న ఆంజనేయులు భార్య అయిన నాగ సుబ్బులు కి తోడేళ్లపల్లె గ్రామం, చాగలమర్రి మండలానికి చెందిన కుమ్మరి కల్లూరి గురు ప్రసాద్ తో ఆక్రమసంబందం పెట్టుకొని రెండు నెలల క్రితం నొస్సశీ దగ్గర లోని నాయనలప్ప ఆలయం లో పెళ్లి చేసుకొని తిరిగి భర్త తోనే సంసారం కొనసాగిస్తూ సదరు గురుప్రసాద్ తో కూడా సహజీవనం చేస్తూ వుండేది. ఈ సమయం లో సహజీవననికి అడ్డూ వున్న భర్తను అడ్డు తొలగించుకోవాలని మృతుని భార్య నాగ సుబ్బులు, గురుప్రసాద్, అతని స్నేహితుడు అయిన షరీఫ్ ముగ్గురు కలసి ఒక పథకం ప్రకారం ఆలోచించి ముద్దాయి గురు ప్రసాద్ మరియు అతని స్నేహితుడు షరీఫ్ లు ఇద్దరు కలసి 31.08.2026వ తేదీ రాత్రి సుమారు 08.00 గంటలకు మృతుడు చిన్న ఆంజనేయులు అందరం కలసి పార్టీ చేసుకుందాం అని అతడిని తీసుకొని వెళ్ళి అతనికి ఫుల్ గా మద్యం తాపించి వారు ఇద్దరు కూడా బండ రాయి తో మోది చంపి చనిపోయినాడు అని దృవికరీంచుకొని అక్కడి నుండి వెళ్లిపోయాడు. సదరు విషయంలో ఆళ్లగడ్డ టౌన్ పోలీసు స్టేషన్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు అని తెలిసి పైన తెలిపిన ముగ్గురు ముద్దాయిలు కలసి ఆళ్లగడ్డ పట్టణం లోని మంగలి కాలనీ లో సమావేశం అయి వుండగా పోలీస్ వారు పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడమైనది. 24 గంటలలో కేసును చేధించిన సిఐ నాగరాజ రావు, ఎస్ఐ చిన్న పీరయ్య ఆళ్లగడ్డ రూరల్ ఎస్ఐ వర ప్రసాద్, పోలీసులు ఉదయ్ కుమార్, మహమ్మద్ రఫీ లను పై అధికారులు అభినందించారు.

కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

ప్రమాదాల నివారణకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలి -మాక్‌డ్రిల్ లను తరచూ నిర్వహించాలి : జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్



నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 02 (రిపబ్లిక్ న్యూస్)
జిల్లాలోని కర్మాగారాల్లో ప్రమాదాల నివారణకు నిర్దేశించిన నిబంధనల ప్రకారం పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ కర్మాగారాల యాజమాన్యాల ప్రతినిధులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ, కర్మాగారాల్లో ప్రమాదాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ కర్మాగారంలో అమలు చేస్తున్న భద్రతా చర్యలను సమీక్షించి, అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు చేపట్టాల్సిన కార్యాచరణపై సంబంధిత ప్రతినిధులను ప్రశ్నించి వివరాలను తెలుసుకున్నారు. కర్మాగారాల్లో మాక్‌డ్రిల్లను క్రమం తప్పకుండా నిర్వహించాలని, వాటిలో అగ్నిమాపక, పోలీస్, అత్యవసర సేవల విభాగాల అధికారులు, సిబ్బంది కూడా భాగస్వాములు కావాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మాక్‌డ్రిల్ల ద్వారా లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దుకోవడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత మేరకు నివారించేందుకు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. అంతకుముందు ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఐ. నారాయణ రెడ్డి జిల్లాలోని కర్మాగారాల పరిస్థితి, భద్రతా ప్రమాణాలు, ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలను సమావేశంలో వివరించారు. జిల్లాలో మొత్తం 32 కర్మాగారాలను ప్రమాదకర కర్మాగారాలుగా గుర్తించామని, వీటిలో ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ కర్మాగారాన్ని అత్యధిక తీవ్ర ప్రమాదకర కర్మాగారంగా గుర్తించినట్లు తెలిపారు. కర్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఫ్యాక్టరీస్ శాఖ ఆధ్వర్యంలో తరచుగా సేఫ్టీ కార్యక్రమాలు, భద్రతా శిక్షణలు, మాక్‌డ్రిల్లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది సమర్థవంతంగా స్పందించేలా అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. సమావేశంలో వివిధ కర్మాగారాల ప్రతినిధులు తమ తమ పరిశ్రమల్లో అమలు చేస్తున్న భద్రతా చర్యలు, అత్యవసర నిర్వహణ ప్రణాళికలు, ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలను వివరించారు. ఈ



సమావేశంలో జిల్లా పోలీస్ శాఖ, మున్సిపల్ కమిషనర్, కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా అగ్నిమాపక అధికారి, ఏపీఎస్‌పీడీసీఎల్, సూపరింటెండెంట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, వ్యవసాయ, రవాణా తదితర శాఖల అధికారులు, వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థుల భద్రతపై పోలీసుల అవగాహన

నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు





నంద్యాల క్రైం, సెప్టెంబర్ 2, (రిపబ్లిక్ న్యూస్): జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, కళాశాలల్లో పోలీస్ అధికారులు విద్యార్థినీ విద్యార్థులకు వివిధ అంశాలపై బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మహిళలు, బాలికల భద్రత, శక్తి యాప్, బాలలపై నేరాలు, బాల్య వివాహాల నివారణ, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మైనర్ డ్రైవింగ్, రోడ్డు భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి మహిళ తమ మొబైల్‌లో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని, శక్తి యాప్ నెంబర్ 7993485111 గురించి విద్యార్థులకు వివరించారు. చిన్నారులపై నేరాలు లేదా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1098కు సమాచారం అందించాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు వచ్చే అనుమానాస్పద మెసేజ్లు, లింకులు, ఫేక్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా ఓటిపి, బ్యాంక్ వివరాలు, పిన్ తదితర రహస్య సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని తెలిపారు. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఎక్కడైనా ఈవ్ టీజింగ్ లేదా ర్యాగింగ్ జరిగితే భయపడకుండా 112 లేదా 100కు సమాచారం అందించాలని తెలిపారు. మైనర్ డ్రైవింగ్ చేయరాదని, వాహనం నడిపే వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం లేదా మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపరాదని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఈ విషయాలను తమ తల్లిదండ్రులకు కూడా తెలియజేసి వారిని అప్రమత్తం చేయాలని పోలీస్ అధికారులు సూచించారు. విద్యార్థుల భద్రత, మహిళల రక్షణ, సైబర్ నేరాల నియంత్రణ కోసం జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

పర్యాటక ప్రాంతాల అభివృద్ధితో

జిల్లా ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలి

పర్యాటకుల రాక పెంచేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి జిల్లా జీడీపీ వృద్ధికి దోహదపడాలి

పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 02 (రిపబ్లిక్ న్యూస్)
లిజిల్లాలోని పర్యాటక, ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాంతాలను అభివృద్ధి చేసి, పర్యాటకుల రాకను పెంచడం ద్వారా జిల్లా జీడీపీ వృద్ధికి దోహదపడేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పర్యాటక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ప్రాంతీయ పర్యాటక అధికారి ఓబులమ్మ, జిల్లా పర్యాటక అధికారి సునీల్ కన్నా, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు, పర్యాటకుల అవసరాలకు అనుగుణంగా కనీస మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించాలన్నారు. పర్యాటకుల రాక పెంచేందుకు సాధారణ ప్రతిపాదనలకు పరిమితం కాకుండా స్పష్టమైన లక్ష్యాలు, ఫలితాలతో కూడిన ప్రాక్టికల్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యాటక అవకాశాలు, వనరులు, అవసరాలు భిన్నంగా ఉన్నందున ప్రాంతాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. కొలిమిగుండ్ల, సంగమేశ్వరం, సూర్యనారాయణ స్వామి ఆలయం, నందికొట్కూరు తదితర ప్రాంతాల్లో ఉన్న ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రకృతి పర్యాటక అవకాశాలను గుర్తించి, వాటికి అవసరమైన సదుపాయాలను కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రహదారి సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే వసతులు, ఆహార సదుపాయాలు, పారిశుధ్యం వంటి కనీస సౌకర్యాల లభ్యత పర్యాటకుల అనుభవాన్ని ప్రభావితం చేస్తాయని కలెక్టర్ తెలిపారు. పర్యాటక ప్రాంతాలకు సులభమైన రాకపోకలు ఉండేలా రహదారి సౌకర్యాలను మెరుగుపరచడంతో పాటు, సందర్శకులకు అవసరమైన ప్రాథమిక వసతులను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

మౌలిక వసతుల పనులు వేగవంతం చేయాలి

పర్యాటక ప్రాంతాల్లో నిర్మిస్తున్న టాయిలెట్ బ్లాక్‌లు, లైటింగ్, రన్నింగ్ వాటర్ తదితర పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. సూర్యనంది క్షేత్రంలో సుమారు రూ.3 లక్షల నుంచి రూ.3.50 లక్షల వ్యయంతో చేపట్టిన లైటింగ్ పనులు పూర్తయ్యాయని, మరుగుదొడ్ల నిర్మాణ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయన్నారు. పర్యాటక ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల జాబితాను సిద్ధం చేసి, సంబంధిత ఎస్ఈ, ఆర్ఎన్ఓలతో సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులు, నిధుల వినియోగ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. సిద్ధేశ్వరం ప్రాంతంలో హెల్త్ రిసార్ట్ ఏర్పాటు చేస్తే శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు అనుకూలమైన ప్రశాంత వాతావరణాన్ని పర్యాటకులకు అందించవచ్చని తెలిపారు.

పారిశుధ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత

పర్యాటక ప్రాంతాల్లో ఫ్లోరింగ్, ఫినిషింగ్ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నవాబ్ బంగ్లా పైభాగం దెబ్బతిన్న నేపథ్యంలో సందర్శకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం బయటి ప్రాంతం నుంచి మాత్రమే సందర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల వివరాలు, చారిత్రక ప్రాధాన్యత, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై సందర్శకులకు సులభంగా సమాచారం అందేలా క్యూఆర్ కోడ్‌లు, డిజిటల్ డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటు పనులను 10 రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్తీక మాసంలో జిల్లాలో నంది ఉత్సవాలను నిర్వహించే దిశగా సమగ్ర డీపీఆర్‌ను సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా పర్యాటక అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలోని పర్యాటక ప్రదేశాలపై పాఠశాల విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని, తద్వారా స్థానిక పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యతను భావితరాలకు పరిచయం చేయాలని కలెక్టర్ సూచించారు.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

- మెగా వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు - చెంచు గిరిజన మహిళలకు చీర, సారే



మహానంది, సెప్టెంబర్ 02, (రిపబ్లిక్ న్యూస్)
జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ పేదలకు సహాయ, సహకారాలు అందించేందుకు జనసేన పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని శ్రీశైలం నియోజకవర్గం నేతలు కుంచపు వరప్రసాద్, కుంచపు శ్రీనివాసులు తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా మహానంది మండలం బుక్కాపురం గ్రామం లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం వద్ద ముందుగా భారీ కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం నంద్యాల పట్టణానికి చెందిన వివిధ విభాగాల వైద్య నిపుణులైన డాక్టర్ల ఆధ్వర్యంలో గ్రామస్తులకు వైద్య శిబిరం నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. తర్వాత మహానంది మండల జనసేన నాయకులతో పాటు యువకులు తమవంతు బాధ్యతగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా నాయకులు కుంచపు వరప్రసాద్, కుంచపు శ్రీనివాసులు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఒకరి ప్రాణాలు కాపాడవచ్చన్నారు నంద్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సుమారు 50 మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. చెంచు, గిరిజన మహిళలకు శ్రావణమాసం పురస్కరించుకుని చీర, సారే అందించి ఆడపడుచులను గౌరవించారు. జనసేన పార్టీ అధ్యక్షుడు, తమ అభిమాన నేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

కోలాహలంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు

జై జనసేన.. జై పవన్ కల్యాణ్ నినాదాలతో మార్మోగిన పట్టణం -ఎల్ఈడీ స్క్రీన్‌పై 'జై కొట్టు' ఆవిష్కరణ..

వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ.. జెండా ఆవిష్కరణ, బహిరంగ సభ





గుంతకల్ సెప్టెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్):

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు గుంతకల్లు పట్టణంలో బుధవారం కోలాహలంగా జరిగాయి. జనసేన పార్టీ శ్రేణులు, అభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పట్టణంలోని ప్రధాన పురవీధులు సందడిగా మారాయి. 'జై జనసేన.. జై పవన్ కల్యాణ్' నినాదాలతో గుంతకల్లు మార్మోగింది. యువత బైక్‌లతో భారీగా తరలిరావడంతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

గుంతకల్లు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పలు కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా పట్టణ పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. యువత ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. బైక్ ర్యాలీ కొనసాగిన మార్గాల్లో పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కనిపించారు.

జెండా ఆవిష్కరణ.. బహిరంగ సభ

అనంతరం కథల వీధిలో వార్డు ఇన్‌చార్జి అంజి ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పవన్ కల్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజా సేవా కార్యక్రమాలపై నాయకులు మాట్లాడారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని శ్రేణులకు సూచించారు.

ఎల్ఈడీ స్క్రీన్‌పై 'జై కొట్టు'

జనసేన యువజన విభాగానికి సంబంధించిన 'జై కొట్టు' కార్యక్రమాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు, యువత ఆసక్తిగా వీక్షించారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో మరింతగా భాగస్వాములను చేయడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వీర మహిళలు బండి చంద్రకళ, ఈరమ్మ, సుజాత, జిల్లా సంయుక్త కార్యదర్శి అరికెరి జీవన్, గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, పామిడి మండల అధ్యక్షుడు ధనుంజయ, గుత్తి మండల అధ్యక్షుడు చిన్న వెంకటేశులు, గుంతకల్లు మండల అధ్యక్షుడు కురువ పురుషోత్తం, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, మాజీ సోషల్ జస్టిస్ విభాగం జిల్లా సభ్యుడు పవన్ నెట్టి, 1వ వార్డు ఇన్‌చార్జి హెన్రిపాల్, 31వ వార్డు ఇన్‌చార్జి విజయకుమార్ ఆటో రామకృష్ణ, బోయ గడ్డ బ్రహ్మయ్య, నాగయ్య రాయల్, నందా, మురళి నాయక్, గాజుల రాఘవేంద్ర, రాయల్ రంగ, విజయ్, మారాకుల రమణ, అమర్, అనిల్, వీరేష్, మల్లీ, మధు, మహేష్, రమేష్ రాజ్, ఆర్.సి. సురేష్, రామంజి, నాగేంద్ర, రమేష్, ఫణి, పర్ష, రవి, మురళి నాయక్, సూరి దాదు, గౌస్, భాషా, సమీ, కృష్ణ, కృష్ణానాయక్, హరీష్, వన్నూరు స్వామి, రైల్వే పాండు, బాలాజీ, వెంకీ, అశోక్, మేస్త్రి వీరేష్, ప్రేమ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు. పామిడి, గుత్తి, గుంతకల్లు ప్రాంతాల నుంచి జనసేన నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో గుంతకల్లు పట్టణంలో పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు సందడిగా సాగాయి.

వినాయక నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన డి.ఎస్.పి శ్రీనివాసరావు.

రైల్వే కోడూరు సెప్టెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్.

రాబోయే వినాయక చవితి వేడుక ను దృష్టిలో ఉంచుకొని వినాయక నిమజ్జన ప్రాంతాలైన మంగంపేట, గోవిందం పల్లి, చెరువులను బుధవారం డిఎస్పి వై శ్రీనివాసరావు పరిశీలించారు, వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా, నిర్వహించేందుకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టాలని రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు.

ఓబులవారిపల్లి మండలంలోని మంగంపేట చెరువు, గోవిందంపల్లి చెరువు ప్రాంతాలను బుధవారం సందర్శించి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. రైల్వేకోడూరు, ఓబులవారిపల్లి మండలాలతో పాటు చిట్వేల్ మండలంలోని పలు ప్రాంతాల నుంచి సుమారు 200 వరకు వినాయక విగ్రహాలు ఈ రెండు చెరువుల్లో నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు, వాహనాలు తరలివచ్చే అవకాశం



ఉందని డీఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.నిమజ్జన ప్రాంతాల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగినంత లైటింగ్, బారికేడింగ్, భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. చెరువుల్లోని పిచ్చి మొక్కలు, వ్యర్థాలు, ఇతర అవరోధాలను తొలగించి ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే నిమజ్జనం సమయంలో భక్తుల రద్దీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు సురక్షితంగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనేలా పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్, ఫైర్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని డీఎస్పీ స్పష్టం చేశారు. అవసరమైన సహకారం కోసం ఏపీఎండీసీ అధికారులతోనూ సమన్వయం చేసుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనాన్ని భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, పర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీలు పోలీసు శాఖకు సహకరించాలని డీఎస్పీ శ్రీనివాసరావు కోరారు.ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి. చంద్రశేఖర్, రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. శ్రీనివాసులు, ఓబులవారిపల్లి ఎస్ఐ కె. సుజన్ కుమార్, కోడూరు పట్టణ ఎస్ఐ లక్ష్మీప్రసాద్రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గుక్కెడు నీళ్లు ఇప్పించండి సారూ !

బండి ఆత్మకూరు జగనన్న కాలంలో నీటి ఎద్దడి
నీటి కోసం అవస్థలు పడుతున్న కాలనీవాసులు
పది రోజులుగా నీరు పట్టించుకోని ప్రత్యేక అధికారులు





బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 2,(రిపబ్లిక్ న్యూస్):- గత పది రోజులుగా కుళాయిలకు నీరు రాక తీవ్ర అవస్థలు పడుతున్నామని బండి ఆత్మకూరులోని జగనన్న కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తాగడానికి గుక్కెడు నీళ్లు ఇప్పించండి మహాప్రభో.. అంటూ పాడైపోయిన కుళాయి వద్ద బుధవారం కాలనీలోని మహిళలు నిరసన చేపట్టారు. నీటి కోసం పంచాయతీ అధికారులను మొరపెట్టుకుంటున్నారు. అయినప్పటికీ పాడైపోయిన కుళాయిలకు మరమ్మత్తులు చేయించలేదని కాలనీవాసులు తెలిపారు. తాము ఇక్కడి నుంచి నీళ్లు తెచ్చుకోవడానికి ఎక్కడికి వెళ్లాలో అర్థం కావడం లేదన్నారు. కుళాయిలకు నీళ్లు రాకపోవడంతో గత పది రోజుల నుంచి పాఠశాల సమయానికి పిల్లలను కూడా బడికి పంపించలేని పరిస్థితి ఏర్పడిందని జగనన్న కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని గ్రామ స్పెషల్ ఆఫీసర్ అయిన తహసిల్దార్ పద్మావతమ్మ దృష్టికి తీసుకు వెళ్లేందుకు కార్యాలయానికి పలుమార్లు



వెళ్ళామని వారు తెలిపారు. దీంతోపాటు జగనన్న కాలనీలో కొళాయి పైపులైను లీకేజీ ఏర్పడి వచ్చిన నీరు కూడా మధ్యలోనే వృధా అవుతుందన్నారు. ఇది కూడా జగనన్న కాలనీలో నీటి ఎద్దడికి ఒక కారణమన్నారు. ఇదే విషయంపై అధికారులకు పలు మార్లు విన్నవించిన వారు పట్టించుకోలేదనీ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుక్కెడు నీటి కోసం హై స్కూల్ సమీపంలో ఉన్న పక్క కాలనీలకు వెళితే అక్కడ కూడా నీరు అందడం లేదనీ ఇంతటి దయనీయ స్థితిలో తాము గడుపుతున్నామని జగనన్న కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా కాలనీలో పాడైపోయిన విద్యుత్ మోటారుకు మరమ్మత్తులు చేయించి నీరు అందించి తమను కాపాడాల్సిందిగా మహిళలు కోరారు.

రేపు చేయిస్తాం.. ఎల్లుండి చేయిస్తాం..

జగనన్న కాలనీలో నీరు రావడంలేదని స్థానిక పంచాయతీ సెక్రటరీ దృష్టికి తీసుకువెళితే ఆయన రేపు చేయిస్తాం.. ఎల్లుండి చేయిస్తాం.. అని కాలయాపన చేస్తున్నారని మహిళలు ఆరోపించారు. కానీ ఇంతవరకు మాకు నీరు రావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

పట్టించుకోని ప్రత్యేక అధికారులు

జగనన్న కాలనీలో నీరు రాక పది రోజులు గడుస్తున్నప్పటికీ ప్రత్యేక అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని కాలనీలోని మహిళలు తెలిపారు. తాము నీటి కోసం పిల్లలను కూడా బడికి పంపకుండా ఇంటి వద్ద ఉంచుకొని పక్క కాలనీలకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రివైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి.

రైల్వే కోడూరు సెప్టెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్.

దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి మహానేత వైఎస్సార్‌కు నివాళులు అర్పించారు.



అనంతరం జగనన్న రాజ్యం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశాయని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

పెద్ద సంఖ్యలో పాల్గొన్న వైసీపీ శ్రేణులు

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బొమ్మరం వైఎస్ ఎంపీపీ గౌరీశంకర్ రాజు పళ్లెం భరత్ కుమార్ రెడ్డి పాల్గొనగా, ఓబులవారిపల్లి మాజీ సర్పంచ్ నూక జైపాల్ రెడ్డి, చిన్న ఓరం పాడు ఎంపీటీసీ దుర్గాప్రసాద్ మైనార్టీ నాయకులు సుంకేసుల రఫీ, గాడివారిపల్లి సొసైటీ మాజీ చైర్మన్ టి.కృష్ణారెడ్డి, పెద్ద ఓరంపాడు మాజీ సర్పంచ్ ఆళ్ల ఈశ్వరయ్య చిన్న ఓరంపాడు మాజీ సర్పంచ్ ముక్కా రమేష్‌కుమార్ రెడ్డి, మంగంపేట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రాళ్లచెరువుపల్లి మాజీ సర్పంచ్ పోలి పాపిరెడ్డి, మండలంలోని పలు గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



కుందూకు నీటి విడుదల

బండి ఆత్మకూరు, సెప్టెంబర్ 2,(రిపబ్లిక్ న్యూస్):- ప్రజల తాగునీటి అవసరాల కోసం నీటిపారుదల శాఖ అధికారులు కుందునదికి నీటిని విడుదల చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల వాగులు, వంకలు నీరు లేక ఎండిపోయాయి. ఈ క్రమంలో పశువులు, మూగజీవులు ప్రజల త్రాగునీటి అవసరాలకు కూడా తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ అధికారులు బుధవారం సాయంత్రం సుమారు 1000 క్యూసెక్కులకు పైగా నీటిని కుందునదికి విడుదల చేశారు. ఎన్నో రోజులుగా నీరు లేక వెల వెల బోయిన కుందూనది నీటి విడుదలతో జలకల సంతరించుకుంది. ఇప్పటికే ప్రజల సాగు త్రాగునీటి అవసరాల కోసం నీటి విడుదల చేయాలని వైసీపీ నేతలు రైతులతో కలిసి భారీఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్వర్ణలో ప్రతిరోజూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక

మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు పీజీఆర్ఎస్ అన్ని శాఖల సిబ్బంది అందుబాటులో
ఓర్వకల్లు ఎంపీడీవో నాగ అనసూయ



ఓర్వకల్లు ప్రతినిధి సెప్టెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)

కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండల ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు స్వర్ణ గ్రామ కార్యాలయంలో ప్రతిరోజూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పీజీఆర్ఎస్ కార్యక్రమం సాగుతుందని ఓర్వకల్లు మండల ఎంపీడీవో నాగ అనసూయ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణ గ్రామ పరిధిలో పనిచేస్తున్న వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సిబ్బంది ఈ వేదికకు హాజ అవుతారన్నారు. దీంతో ప్రజలు తమ సమస్యలను సంబంధిత శాఖల సిబ్బందికి నేరుగా తెలియజేసి పరిష్కారం పొందే అవకాశం కల్పించినట్లు తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఒకే వేదిక ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు.ప్రజలు తమ సమస్యలను పీజీఆర్ఎస్ వేదికపై సంబంధిత శాఖల సిబ్బందికి అందజేసి పరిష్కారం పొందాలని అధికారులు సూచించారు. ఈ అవకాశాన్ని స్వర్ణ గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఓర్వకల్లు ఎంపీడీవో నాగ అనసూయ కోరారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా చెట్లు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీధర్.





రైల్వే కోడూరు సెప్టెంబర్ 2 రిపబ్లిక్ న్యూస్.జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఓబులవారిపల్లి మండలం మంగంపేటలో చెట్లు నాటే కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పాల్గొన్నారు, ఆయనతోపాటు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర , మంగంపేట టీడీపీ సీనియర్ నాయకులు కళ్ళ చలపతి, గునిపాటి వేణుగోపాల్, నారదాసు సునీల్ జనసేన పార్టీ నాయకులు లావులూరి చరణ్, చేని శివ, గంటా రాజా, లావులూరి రాజేష్ , స్థానిక యువ నాయకులు నారదాసు శివ, చింతల బాలు పోతల తులసి ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

మానవతా విలువలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ట్రస్ట్ అధ్యక్షుడు గొడుగు నాగరాజు -సత్య ధర్మ బౌద్ధ కవితోత్సవం గోడపత్రికల ఆవిష్కరణ



అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 02,(రిపబ్లిక్ న్యూస్):మానవతా విలువలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలనిట్రస్ట్ అధ్యక్షుడు గొడుగు నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా గొడుగు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సత్యధర్మబౌద్ధ కవితోత్సవం గోడపత్రికలను బుధవారం అనంతపురంలోని ఆర్డీటీ ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు. ట్రస్ట్ అధ్యక్షుడు గొడుగు నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీటీ ప్రతినిధి మాంచు ఫెరర్, ట్రస్ట్ కార్యదర్శి అన్నపాటి వెంగమ్మని, సలహాదారు, రిటైర్డ్ డీఎస్పీ రమాకాంత్, ప్రముఖ సామాజిక సేవకులు డాక్టర్ సత్యనిర్ధారణ, తెలుగు వెలుగు అధ్యక్షుడు టీవీ రెడ్డి, బుద్ధ విహార్ సభ్యులు, న్యాయవాది హరిప్రసాద్, ఎన్జీవో నాయకులు దేవ తదితరులు పాల్గొని గోడపత్రికలను ఆవిష్కరించారు.

పుట్టినరోజు శుభాకాంక్షలు

జెల్ల భాగయ్య తనయుడు జెల్ల రుత్విక్ కీ.

అందోల్ సెప్టెంబర్ 2(రిపబ్లిక్ న్యూస్)

జెల్ల భాగయ్య (సౌలు) వంశోద్ధారకుడు జెల్ల రుత్విక్ పుట్టినరోజు సందర్భంగా ఆయు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో ఎల్లవేళలా , దేవుడి ఆశీస్సులు, తల్లిదండ్రుల దీవెనలు పొంది ఎల్లప్పుడు చిరునవ్వుతో జీవితాంతం ఉండాలని కోరుతూ మరొకసారి పుట్టినరోజు శు భాకాంక్షలు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888

జగిత్యాలలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

జనసేన కార్యాలయంలో కేక్ కటింగ్.. భారీ రక్తదాన శిబిరం, మెడికల్ హెల్త్ చెకప్‌లు

పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు: బెక్కం జనార్దన్





రాయికల్ మండలం సెప్టెంబర్,02(రిపబ్లిక్ న్యూస్)

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జగిత్యాల లో జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవే లక్ష్యంగా భారీ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు బెక్కం జనార్దన్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు జనసైనికులు, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బెక్కం జనార్దన్ మాట్లాడుతూ.. ప్రజలకు



సేవ చేయడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రస్థానానికి స్ఫూర్తి అని అన్నారు. ఆయన జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా రక్తదానం వంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఒక్క యూనిట్ రక్తం కూడా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉందని, యువత మరింతగా సామాజిక సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

రక్తదాన శిబిరంతో పాటు మెడికల్ హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి వైద్య సిబ్బంది ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు.

జగిత్యాల నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి జనసైనికులు, వీర మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ జనసేన పార్టీ తరపున బెక్కం జనార్దన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సేవా కార్యక్రమాలతో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించడం ద్వారా జనసేన కార్యకర్తలు తమ అభిమాన నాయకుడిపై ఉన్న అభిమానం, సామాజిక బాధ్యతను చాటుకున్నారు.

పద్య పఠనం తో తెలుగు వికాసం
రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు



రాయికల్ మండలం సెప్టెంబర్,02(రిపబ్లిక్ న్యూస్)

తెలుగు భాష గొప్పదనం పద్య పఠనం తోనే తెలుస్తుందని తెలుగు భాష వికాసానికి పద్య పఠనం దోహదం చేస్తుందని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు.తెలుగుభాషోపాధ్యాయుల రాయికల్ మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల విద్యార్థులు మండలస్థాయి పద్యపఠన పోటీ నిర్వహించారు.విద్యార్థుల్లో తెలుగు భాషా సౌందర్యాన్ని, ప్రాచీన పద్య సాహిత్య పరిమళాలను, నైతిక విలువలను పెంపొందించేందుకు 'పద్యపఠన పోటీ తోడ్పడుతుందని ఫోరం కన్వీనర్ చెరుకు మహేశ్వర శర్మ తెలుగు భాష ప్రాముఖ్యత ను వివరించారు.రాయికల్ మండలస్థాయి పద్యపఠన పోటీలో సీనియర్ విభాగంలో ప్రథమ స్థానం.పి.కృపాకర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలమైతాపూర్ ద్వితీయ స్థానంయస్.వైష్ణవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటిక్యాల జూనియర్ విభాగంలో ప్రథమ స్థానం.షైనీ శ్రీ యంపియుపియస్ అయోధ్య ద్వితీయ స్థానంబి.వినీలా శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ సాధించారని తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ తెలిపారు.విజేతలకు బహుమతులు, పాల్గొన్నవారికి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలు గా తెలుగు సామెతలు జానపదాలు అందిస్తున్న కైరం రమణ, ఉపాధ్యాయులు వేల్పుల గంగారాజం,ఐయిఆర్పి పి.సృజన వ్యవహరించగా ,వివిధ పాఠశాలల తెలుగు ఉపాధ్యాయులు,బి.శ్రీలత,యస్.గంగారాజం, శైలజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం న్యాయనిర్ణేతలను ఘనంగా సన్మానించారు

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉయ్యా శిరీష పై జరిగిన
అత్యాచారయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

ఆదివాసి పి వి టీజీల రాష్ట్ర ఐక్యవేదిక కార్యనిర్వాహణ కార్యదర్శి కురుశంగా వేణు
మరియు ఆదివాసి పివిటిజల రాష్ట్ర ఐక్యవేదిక మహిళా అధ్యక్షురాలు హడావి మంజుల

రాయికల్ మండలం సెప్టెంబర్02(రిపబ్లిక్ న్యూస్)

ఆదివాసీ అమాయకురాళ్లపై అత్యాచార ఘటనలు ఇంకా వెలువెత్తుతూనే ఉన్నాయని హైదరాబాద్ అందుబాటులో దూరంలో వైద్యశాలలో ఆదివాసి విద్యార్థినిపై జరిగిన అత్యాచార అగహిత్య హత్యాకాండము తీవ్రంగా ఖండించడమే కాకుండా దోషులను బహిరంగంగా కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా వారు అన్నారు మహిళలపై జరుగుతున్న హత్యాకాండలను ఎప్పటికప్పుడు పత్రికల్లో ఎండగడుతున్నప్పటికీ ""ప్రభుత్వాలకు పట్టవా సంరక్షణ లోపం కాదా ఆదివాసిగూడశీలో దీపమై వెలిగాల్సిన ఒక మహిళ అభాల అర్ధనాథాలతో అత్యాచార హింసకాండ కు బలిగైతే కారకులు ఎవరు కాలం సాక్షిగా ఏ కలంతో రాయాలి ఈ చరిత్రను ఈ చీకటి కథలో ముగించాలి ""అంటే ప్రభుత్వం కఠినమైన చర్యలను తీసుకోవాలని పిలుపునిచ్చారు బాధితురాలకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా మరియు కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని అలాగే దీని వెనుక ఎంత మంది పెద్దవారు ఉన్నా వారిని కఠినంగా శిక్షించి ఉరితీయాలి అన్నారు మరియు ఈ కేసును సిబిసిఐడి ద్వారా ఎంక్వయిరీ చేయించి వెంటనే దుండగులపై చర్యలు తీసుకోవాలని



పిలుపునిచ్చారు దిశా లాంటి చట్టాలు ఉన్నప్పటికీ పోకిరీల ఆగడాలు ఎక్కువయ్యానీ అని రాష్ట్రంలో డ్రగ్స్ ప్రావీణ్యత మత్తు పదార్థాలు హరికట్టాలని ముఖ్యంగా మహిళ శిశు బాలికల సంరక్షణ ప్రధాన ధ్యేయంగా ప్రయాణించాలని బాధితురాలకు న్యాయం జరిగే వరకు గ్రామ గ్రామాన శిరీషకు నివాళులు అర్పిస్తూనే నిరసనలు తెలియజేస్తామని వారికి న్యాయం జరిగే వరకూ రాస్తారోకోలు ధర్నాలు తప్పవని యుద్ధ ప్రతిపాదికన ఇట్టి సమస్యను ప్రభుత్వం ప్రత్యేక కోణంలో చూసి వెంటనే పరిష్కారం మార్గాలు చేయాలని బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి కోరారు ఈ కార్యక్రమంలో వీరితోపాటు రూపా దివ్య మీనా యోగిత కనక తదితరులు పాల్గొన్న రు

ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలి

ఎస్సి, ఎస్టీ కేసుల రహిత జిల్లాగా తీర్చి దిద్దాలి
పౌరహక్కుల దినోత్సవాన్ని తప్పకుండా నిర్వహించాలి
ఎస్సి,ఎస్టీ ఉద్యోగులతో సానుకూలంగా వ్యవహరించాలి
మానవీయ కోణంలో సేవలు అందించాలి
రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పథకాల అమలు, సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో ఐడీఓసీలో సమీక్ష సమావేశం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజల అభ్యున్నతికి అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యుడు కే.లక్ష్మి నారాయణ లుజిల్లా పర్యటనకు రాగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎస్పీ డివి శ్రీనివాసరావు స్వాగతం పలికి.. పుష్పగుచ్ఛం అందజేశారు.

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఎస్పీ శ్రీనివాసరావు, కమిషన్ సభ్యుడు కే .లక్ష్మీ నారాయణ తో కలిసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పథకాల అమలు, సంక్షేమం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందుతున్న పథకాలు, సంక్షేమం, అట్రాసిటీ కేసుల పరిష్కారం గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలు అర్హులైన ఎస్సీ, ఎస్టీలకు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంఖ్య, అంబేద్కర్ ఓవర్సీస్ పథకం, కులాంతర వివాహాల ఆర్థిక చేయూత, ఇందిరమ్మ ఇండ్లు, జాబ్ కార్డు కలిగిఉన్న ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తున్న పని వివరాలను అధికారుల ద్వారా సమీక్షించారు.

ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల



నమోదు ఛార్జ్ షీట్ దాఖలు వివరాలు తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద నమోదయిన కేసుల దర్యాప్తు త్వరితగతిన, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాధితులకు నష్ట పరిహారం అందేవిధంగా చూడాలని వివరించారు. ప్రతినెలా చివరి వారంలో మండలాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమావేశాల్లో పాల్గొని, ప్రజల్లో ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలు, చట్టాల గురించి అవగాహన కల్పించాలని వివరించారు. ప్రజలకు మానవీయ కోణంలో సేవలు అందించాలని సూచించారు.

ఖచ్చితంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు. ఏవైనా అభివృద్ధికి సంబంధించి నిధులు పెండింగ్ ఉంటే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విడుదల అయ్యేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల అభ్యున్నతితో పాటు, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా మరింత కృషి చేయాలని తెలిపారు. ఆయా శాఖల అధికారులు అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో లోని పారిశుధ్య కార్మికులకు ఎస్ బీ ఐ బ్యాంక్ ఖాతాలు తీయించాలని, దీంతో కార్మికులకు భీమా సౌకర్యం ఉందని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కు అభినందన

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సేవలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అభినందించారు. జిల్లా కలెక్టర్ అందరికీ ఒకే న్యాయం చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థులు, ప్రజలకు అందిస్తున్న ఉత్తమ సేవలను కొనియాడారు. ఎస్సీ, ఎస్టీలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. పోలీసులు, ఇతర శాఖల అధికారుల సేవలను అభినందించారు.



కామన్ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు క్షేత్రస్థాయిలో అందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాల, రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తూ, ప్రతి రోజూ కామన్ మెనూ అమలు చేస్తూ విద్యా బోధన సాగిస్తున్నా మన్నారు. అన్ని విద్యాలయాల్లో ప్రత్యేక అధికారులను నియమించి

తనిఖీ చేయిస్తూ.. విద్యార్థులతో కలిసి భోజనం చేసేలా చూస్తున్నామని, ఏమైనా ఇబ్బందులు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులందరికీ ఉపకార వేతనాలు, కులాంతర వివాహాల ఆర్థిక సహకారం, అంబేద్కర్ ఓవర్సీస్ ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు.

జిల్లా ఎస్సీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలు తెలియజేశారు. కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు వివరించారు. వివిధ దశల్లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం కలిగేలా చూస్తామని అన్నారు. కేసుల దర్యాప్తు పారదర్శకంగా చేపడతామని తెలిపారు.

సమావేశంలో అదనపు కలెక్టర్ అంబదాసు రాజేశ్వర్ , డీఎఫ్ఓ జో జి,జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం, ఆర్డీఓలు రమాదేవి, బవయ్య , రామకృష్ణ లు, డీఎస్పీలు ప్రసన్నకుమార్ , నరేందర్ , వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారులు సింధు, విజయ లక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి నీలిమ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు,వివిధ సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్. హియరింగ్ (వ్యక్తిగత విచారణ

ముమ్మరంగా కొనసాగాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.





మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)శివంపేట్ మండలం కొత్తపేట్ గ్రామంలో ఎస్ ఐ ఆర్ హియరింగ్ కేసులను నర్సాపూర్ ఆర్డిఓ, రామకృష్ణ తాసిల్దార్ కమలాద్రి తో కలిసి కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివంపేట మండలం కొత్తపేట గ్రామమును సందర్శించి ఎస్ ఐ ఆర్ కు సంబంధించి ఓటరు జాబితాలో గుర్తించబడిన తప్పుల సవరణకు జారిచేసినటువంటి నోటిసుల విచారణ ప్రక్రియను మరియు బి ఎల్ ఓ యాప్ నందు నమోదు చేసి ఏ ఈ ఆర్ ఓ లాగిన్ కు పంపు విదానము మరియు ఏ ఈ ఆర్ ఓ లాగిన్ నందు ధృవీకరణ ప్రక్రియను పరిశీలించడం జరిగిందన్నారు.అర్హత కలిగిన ప్రతి ఓటు నమోదు ఉండాలని మరియు అనర్హత కలిగిన ఓటును తొలగించాలని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ఖచ్చితత్వంతో జరగాలని సూచించారు. కోతపేట గ్రామానికి సంబంధించి 187 (ఏనామలీస్) పేరు మరియు వయసు పొరపాట్లు, 2002 సంవత్సరమునకు సంబంధించి ఓటరు/వారి పూర్వికుల పేరుతో జతచేయలేకపోవడం వంటి మొత్తం 227 తప్పులను గుర్తించడం జరిగిందని చెప్పారు. ఇప్పటివరకు 78 మంది వారికి సంబంధించిన డాకుమెంట్లు సమర్పించగా ఆన్లైన్ నందు నమోదు చేయడం జరిగినది. అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివప్రసాద్ సంబంధిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

22ఏ భూములపై ఎంపీల గర్జన.. నర్సాపూర్‌లో బీజేపీ మహాధర్నా

రైతులకు పూర్తి హక్కులు కల్పించాలని డిమాండ్

నర్సాపూర్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)



22ఏ నిషేధిత భూముల సమస్యల పరిష్కారం కోసం నర్సాపూర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు పలువురు రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. 22ఏ జాబితాలో ఉన్న రైతుల భూములను తొలగించి వారికి న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి ఎంపీలు రఘునందన్ రావు, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై రైతుల సమస్యలపై గళం విప్పారు. 22ఏ నిషేధిత జాబితాలో భూములు ఉండటం వల్ల రైతులు తమ భూములను విక్రయించుకోవడం, రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వంటి అంశాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతుల భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి వారికి పూర్తి హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.రైతుల సమస్యలపై ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ నెల 7వ తేదీ నుంచి 22వ తేదీ వరకు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని, పెద్ద ఎత్తున సంతకాలు సేకరించి ప్రభుత్వానికి వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు.సెప్టెంబర్ 22న నర్సాపూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించి సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేయనున్నట్లు నాయకులు తెలిపారు. 22ఏ నిషేధిత భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని హెచ్చరించారు.

ఈ సందర్భంగా సెప్టెంబర్ 22న జరగనున్న భారీ ర్యాలీని విజయవంతం చేయాలని రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ 420 హామీల అమలులో వైఫల్యం..
బీఆర్ఎస్ పోరుబాటకు శ్రీకారం

100 రోజుల్లో అమలు చేస్తామన్నారు.. 1000 రోజులు దాటినా హామీలు నెరవేరలేదని విమర్శ
తొలి రోజు ఇంటింటికి బాకీ కార్డుల పంపిణీ.. 420 అడుగుల ప్లెక్సీ ప్రదర్శన

నర్సాపూర్ నియోజకవర్గ
ప్రతినిధి సెప్టెంబర్ 2 (రిపబ్లిక్ న్యూస్)



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. అధికారంలోకి వచ్చి 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, 1000 రోజులు గడుస్తున్నా అనేక హామీలను అమలు చేయలేదని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏడు రోజుల పోరుబాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలి రోజు ఇంటింటికి బాకీ కార్డుల పంపిణీతో పాటు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గుర్తు చేస్తూ 420 అడుగుల భారీ ప్లెక్సీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ, వాటి అమలు కోసం బీఆర్ఎస్ ప్రజా పోరాటాన్ని ఉధృతం చేస్తుందని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలులో జరుగుతున్న వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు చేపడుతున్న ఏడు రోజుల పోరుబాట కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని ఆమె స్పష్టం చేశారు.